నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
05 మే
2024
పేజీలు 12
గుంటూరు
పల్నాడు

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్
- సూర్య ఇంటర్వ్యూ మాట్లాడుతున్న పెదకూరపాడు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్

# ఒక్క అవకాశం ఇవ్వండి..



## మీ సేవకుడినవుతా.... అభివృద్ధి చేస్తా

ఒక్క అవకాశం ఇస్తే ... పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవ చేస్తానని కూటమి పెదకూరపాడు నియోజకవర్గ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు.నిత్యం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటానని అన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సూర్యా ప్రతినిధితో శనివారం ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన మాటల్లో వివరాలు....

3లో

- పెదకూరపాడు, మేజర్ న్యూస్



# ప్రజా పరపతి పెరగాలంటే యరపతినేని గెలవాలి

**చంద్రబాబు సీఎం కావాలి**

- ఓటుతో వైసిపిని తరిమేయాలి
- జగన్ రెడ్డి పాలనకు వీడ్కోలు పలకండి
- యరపతినేనికి బ్రహ్మ రథం పడుతున్న పల్లెలు
- కాసు అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు

**గురజాల, మేజర్ న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల అభ్యున్నతి సుగుమం అవుతుందని గురజాల నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పిడుగురాళ్ల మండలంలోని కొనంకి గ్రామంలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి శ్రీ యరపతినేని శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటగా కోనంకి తండా నందు మహిళలు హరతులతో స్వాగతం పలికారు. అనంతరం కోనంకి గ్రామంలో యువత ఏర్పాటు చేసిన స్వాగత గజమాలతో ప్రచారం మొదలు పెట్టారు.

మిగతా 3లో

# దళితుల ఆత్మ గౌరవం జగన్

- ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, మంత్రి విడదల రజిని
- జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు మాదిగలు సిద్ధం
- నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాలతో పాటు ఊరి చివరికి వెలివేయబడ్డ వారికి సైతం సమానంగా దక్కాలంటే పరిపాలన వికేంద్రీకరణ జరగాలన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడుకున్న సుపరిపాలన అందించినట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, మంత్రి విడదల రజిని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మళ్ళీ వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయితే తప్ప రాష్ట్రంలో సామాజిక న్యాయం కొనసాగదని మాదిగలు, మాదిగ ఉపకులాలే కాకుండా అన్ని అణగారిన వర్గాలు ఒక నిశ్చిత అభిప్రాయానికి వచ్చినట్లు వారు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలతో పాటు దళిత వర్గాలన్నీ స్వచ్ఛందంగా ముందుకొచ్చి వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్న నిజమే అందుకు ప్రత్యక్ష నిదర్శనమని వారు ప్రకటించారు. మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా... చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ఓటమే ధ్యేయంగా... కృషి చేసేందుకు, యావత్ మాదిగ జాతిని సిద్ధం చేసేందుకు, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు నేతృత్వంలో శనివారం మంత్రి విడదల రజిని నివాసంలో ఈ కార్యక్రమం

మిగతా 3లో

# సుచరిత జోరు... ప్రచార హోరు..!





- భారీ మెజార్టీయే టార్గెట్ గా సుచరిత ఎన్నికల ప్రచారం
- ప్రభుత్వ పథకాల ఆవశ్యకతను వివరిస్తూ సాగుతున్న ప్రచారం తీరు
- గ్రామ గ్రామాన , గడప గడపకు వెళ్ళి ప్రజలతో మమేకం అవుతున్న సుచరిత
- తాడికొండ ఆడపడుచుని ఆశీర్వదించమని కోరుతున్న సుచరిత
- డబ్బు మూటలతో వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అంటూ సుచరిత పిలుపు
- మే 13 వ తేదీన ఫ్యాన్ గుర్తు పై ఓటేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని అభ్యర్థన

హోం శాఖ మాజీ మంత్రి , ప్రత్తిపాడు శాసన సభ్యురాలు, తాడికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని శ్రీమతి మేకతోటి సుచరిత ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఎన్నికల తేదీ సమీపిస్తున్న తరుణంలో గేరు మార్చి స్పీడు పెంచారు. గడప గడపకు వెళ్లి ప్రజలతో మమేకం అవుతున్నారు. ప్రభుత్వ పథకాలు ,సంక్షేమ ఫలాలు అందాలి అంటే జగనన్న ప్రభుత్వం రావాలని వివరిస్తున్నారు. ఫిరంగిపురంలో పుట్టిపెరిగానని , తాడికొండ తన సొంత నియోజకవర్గమని , నియోజకవర్గ ఆడపడుచుని ఆశీర్వదించమని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. భారీ మెజార్టీయే టార్గెట్ గా తాడికొండలో కనీవినని రీతిలో సుచరిత ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు......

**గుంటూరు మేజర్ న్యూస్ :** తాడికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని శ్రీమతి మేకతోటి సుచరిత ఎన్నికల ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ప్రతిరోజు 3 నుండి 5 గ్రామాల్లోని ప్రజలతో మమేకం అవుతున్నారు. జగనన్న

మిగతా 3లో

# కత్తెర సురేష్ దంపతులు420



తుళ్లూరు మేజర్ న్యూస్.. కత్తెర సురేష్, భార్య హనీ క్రిస్టినా దంపతులు ఇద్దరూ 420లని వైసీపీ నేత బరిగెల కోటేష్ విమర్శించారు. శనివారం తుళ్లూరు హెచ్ ఎస్ఆర్ కళ్యాణ మండపంలో మీడియాతో మాట్లాడుతూ కత్తెర సురేష్ దంపతులపై ఆయన విరుచుకుపడ్డారు. అవినీతిపరుడు దుర్మార్గుడు తనకున్న నలుగురు పిల్లలను కూడా పెంచుకోలేని అసమర్థుడు కత్తెర సురేష్ అని తీవ్రస్థాయిలో విమర్శించారు. విదేశాల నుండి హార్వెస్ట్ ఇండియా సంస్థ పేరుట ఎన్నో మోసాలు చేశాడని వాటిని రక్షించుకోవడం కోసం పార్టీలు మారే నీచ సంస్కృతి కత్తెర సురేష్ దని అన్నారు. తప్పుడు అఫిడవిట్ ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేశారని ఆరోపించారు. తక్షణమే జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపరులైన కత్తెర దంపతులను చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకోవడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు నేను చేసే ఆరోపణలు నిరూపించేందుకు సాక్షాలతో వస్తానని ఎప్పుడైనా ఎక్కడైనా కత్తెర దంపతులతో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో 175 కి 175 సీట్లు జగన్మోహన్ రెడ్డి విజయం సాధించ పోతున్నాడని ఆయన వివరించారు.

# 1600వ రోజుకు అమరావతి మహోద్యమం



తుళ్లూరు మేజర్ న్యూస్ : మూడు రాజధానులకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన అమరావతి మహోద్యమం శనివారం నాటికి 1600వ రోజుకు చేరింది. రాజధాని నిర్మాణానికి 29 గ్రామాలకు చెందిన 29,514 మంది రైతులు 34 వేల 415 ఎకరాల భూమిని ఇచ్చారు.ఎన్నికలలో గెలిచి అధికా రంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం చేసిన మూడు రాజధానుల ప్రకటనకు వ్యతిరేకంగా రైతులు, మహిళలు, రైతు కూలీలు ఉద్యమంబాట పట్టారు. ఉద్యమానికి వైసిపి మినహా అన్ని రాజకీయ పక్షాలు మద్దతుగా నిలిచాయి. ఎన్నో నిర్బంధాలు, కేసులు,ఉద్యమంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపినా దేనికి వెరవకుండా రైతులు,మహిళలు 1600 రోజులుగా ఆందోళనలు కొనసా గిస్తున్నారు. అమరావతి మహా ఉద్యమం 1600 వ రోజుకు చేరడాన్ని పురస్క రించుకుని తుళ్లూరు, వెంకటపాలెం, మందడం, అనంతవరం, దొండపాడు తదితర గ్రామాల్లో రైతులు,మహిళలు,రైతు కూలీలు పెద్ద ఎత్తున ఆందోళన బాట చేపట్టారు. నేలపాడు దగ్గర ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల భవన సముదాయాల వద్ద రైతులు,మహిళలు వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రజాధనంతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయని నిరసన వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలో అమరులైన 272 మంది రైతులకు అమరావతి రైతులు నివాళిఅర్పించారు. దేవాలయాలలో అఖండ జ్యోతిని వెలిగించి అమరావతిని నిర్మించే సమర్థునికి ఎన్నికలలో విజయం సిద్ధింప జేయాల నిఆకాంక్షించారు. రైతులు,మహిళలతో పాటు చిన్నారులు నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.ప్ల కార్డు లు చేతబట్టి ' జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు.

# నేడు ఏటుకూరులో వైసీపీ భారీ ర్యాలీ



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ఆదివారం సాయంత్రం 5 గుంటూరు 16వ డివిజన్ ఏటుకూరు గ్రామంలో వైసిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆళ్ల రవి దేవరాజ్ శనివారం తెలిపారు. గుంటూరు పార్లమెంటరీ నియోజక వర్గ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, ప్రత్తిపాడు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాపు నాయకులు వంగవీటి నరేంద్ర, జిడిసిసి బ్యాంక్ చైర్మన్ సీతారామాంజనేయులు ర్యాలీలో పాల్గొంటారని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులు ఈ కార్యక్రమములో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆళ్ల రవిదేవరాజు (ఏటుకూరు రాజు) ఈ సందర్భంగా కోరారు.

# మత్తు పదార్థాల ముఠా గుట్టు రట్టు



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఎస్ఈబి అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ముందస్తు సమాచారంతో తాడేపల్లి బైపాస్ రోడ్ వద్ద 5 లక్షల 28 వేలు విలువైన 88 గ్రాముల మెత్ అనే మత్తు పదార్థంను పట్టుకున్నారు. బెంగళూరులో కొనుగోలు చేసి విజయవాడ గుంటూరు హైవే పై మత్తు పదార్థాన్ని విక్రయిస్తున్న ముగ్గురు యువకులను సెబ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరి సెబ్ కార్యాలయంలో గుంటూరు జిల్లా సెబి అడిషనల్ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు వివరాలను శనివారం ఉదయం మీడియాకు తెలిపారు. మంగళగిరి ఎబి ఇన్స్పెక్టర్ పి.ప్రసన్న లక్ష్మీ బృందములతో మూడో తేదీ సాయంత్రం తాడేపల్లి మండలంలోని కుంచనపల్లి గ్రామ పరిధిలో గల నేషనల్ హైవే 16 పై గల గుంటూరు నుండి విజయవాడకు వెళ్ళు సర్వీస్ రోడ్డు కు ఎడమవైపున గల డీమార్ట్ స్టోర్ ఎదురుగా రోడ్డుకి ఎడమవైపున ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద 88 గ్రాముల మెత్ అను మత్తు పదార్థం, ఒక ద్విచక్ర వాహనము మరియు వారి సెల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకోనడం జరిగింది.ఈ కేసు దర్యాప్తులో ఉంది. ఇంకా కొంతమంది అరెస్ట్ కావాలసిఉంది. ఈ కేసు పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సెబీ హెడ్ఆఫీసు సిబ్బంది, మంగళగిరి సెబి సిబ్బందిని కమీషనర్ రవిప్రకాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము 2024 అసెంబ్లీ మరియు లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం మరియు మత్తుపదా ర్థాల అక్రమార్కుల మీద ముమ్మర ముగా దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేయడము జరుగుచు న్నది. అందులో భాగముగా రాబ డిన విశ్వసనీయ సమాచారం మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు ఎం వెంకటేశ్వరరావు, సెబి, గుం టూరు ఈ దాడులలో మంగళగిరి ఎస్ఈబి సిఐ లక్ష్మీ ప్రసన్న ఎస్ఐ రాజేంద్ర సిబ్బంది పి పద్మజ ,శ్రీను ,నాగరాజు నరసింహా రావు రమేష్ రజిని తదితరులు పాల్గొన్నారు ఈ కేసు పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సెబిహెడ్ ఆఫీస్ సిబ్బంది మంగళగిరి సెబి సిబ్బందిని అభినందించారు.

# నక్క ఆనందబాబుని గెలిపించండి



గుంటూరు మేజర్ న్యూస్ : వేమూరు నియోజక వర్గం తెలుగుదేశం అభ్యర్థి నక్క ఆనందబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ కోరారు వేమూరు నియోజకవర్గం కిష్కిందపాలెంలో జరిగిన సమావేశంలో 200 మంది కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ వైసీపీలో పేద బడుగు బలహీన వర్గాలకు స్థానం లేదని విమర్శించారు తాము వైసిపి పార్టీ కోసం 12 సంవత్సరాలు కష్టపడిన ఎటు వంటి ఫలితం దక్కలేదన్నారు అందుకే వైసీపీని వీడి తెలు గుదేశం పార్టీలో చేరామని చెప్పారు వేమూరు నియోజక వర్గ తెలుగుదేశం అభ్యర్థి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం అధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తెలుగుదేశం ప్రవేశపెట్టిందని తెలిపారు తనను ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిం చాలని కోరారు తను గెలిచిన తర్వాత ప్రజల అవసరాలు తీరుస్తానని వెల్లడించారు ఈ కార్య క్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్ మైనేని మురళీకృష్ణ పల్లికొండ ప్రకాష్ తేజ శ్రీను బాబు మధు ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ పొన్నూరు పర్యటనను విజయవంతం చేయండి



పెదకాకాని మేజర్ న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 5వ తేదీన పొన్నూరులో నిర్వహించి తలపెట్టిన ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని పెదకాకాని మండల కాపు సంఘం నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాపు సంఘం నాయకులు గొట్టిముక్కల పూర్ణచంద్రరావు వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పర్యటన అడ్డుకోవాలని పొన్నూరులో ఏర్పాటు చేసిన హెలిపాడ్ ను వైసిపి నాయకులు ధ్వంసం చేయడం వారి వికృత చేష్టలకు పరాకాష్ట అని అన్నారు వెంకటకృష్ణాపురం సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పర్యటనను అడ్డుకోవడానికి వైసిపి నాయకులు చేస్తున్న అరాచ కాలను పొన్నూ రు నియోజకవర్గ కాపు సోదరులు గమని స్తున్నారని త్వరలో జరగనున్న ఎన్నికలలో వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు హెలిపాడ్ ను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు సమావేశంలో బండారు శ్రీనివాస రావు మైలా బుజ్జి మునగ గోపీచంద్ కళ్యాణం శంకర్రావు దంతాల శ్రీనివా సరావు కంకణం గోపి శంకర్ శివన్నారాయణ హరిబాబు గోపి బండారు రాము తదితరులు పాల్గొన్నారు

# 'ఆంధ్రలో సినీ పరిశ్రమ అభివృద్ధే మాలక్ష్యం



తెనాలి,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినీపరిశ్రమ అభివృద్ధి మాత్రమే తమ ముందున్న లక్ష్యమని దర్శకుల దినోత్సవంలో పాల్గొన్న ఎపి దర్శకులు గళమెత్తారు. స్థానిక రత్న ఫార్చున్ కళ్యాణ మండపం లోశనివారం సినిమా దర్శకుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మా ఎపి ' నిర్వహించిన ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలువురు దర్శకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి 'మా- ఎపి' వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా దర్శకరత్న దాసరి నారాయణరావు స్మారక పురస్కారాన్ని అంకురం, మౌనం, శ్రీకారం, చిత్రాల దర్శకుడు, జాతీయ అవార్డు గ్రహీత సి.ఉమా మహేశ్వరరావు అందుకున్నారు. 40 సినిమాలకు దర్శకత్వం వహించిన దర్శకుడు భరత్ పారేపల్లి కూడా 'దాసరి' పురస్కారాన్ని పట్టణానికినికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ కొత్తమాసు శ్యామ్ ప్రసాద్ అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కి చెందిన దర్శకులు 'డాడీశ్రీనివాస్, ఓం సాయి, బి. సోమసుందరం, చలవాది శివ ప్రసాద్ లు దర్శక దినోత్సవ సంద ర్భంగా' మా బి ఎపి నుండి గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ మేనేజర్ శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో చిత్రీకరించిన సినిమాలకు ప్రభుత్వం లొకేషన్లు ఉచితంగా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో షూటింగ్ లు నిర్విరామంగా జరగటానికి దర్శకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవల్సిందిగా ఆయన కోరారు. వర్థమానజి హీరోరోయిన్లు దివిజ, మౌనిక రెడ్డి, టీనా చౌదరిలను 'ఎపి' సత్కరించింది. కార్యక్రమం లో ముందు గ్రీష్మ శ్రీ భరతనాట్య ప్రదర్శన చేయగా మానసిక వైద్యులు డాక్టర్ బనపూడి శరత్ బాబు దర్శక దినోత్సవ ప్రత్యేక గీతాన్ని ఆలపించారు. కార్యక్రమాన్ని దర్శకుడు కనపర్తి రత్నాకర్ ప్రారంభించగా నటుడు మిలటరీ ప్రసాద్ వందన సమర్పణ చేశారు.కాగా శ్రీకాంత్, వెంకీ రావణ్, తదితరులు పర్య వేక్షించారు.

## ప్రజా పరపతి పెరగాలంటే యరపతినేని గెలవాలి

**మొదటిపేజి తరువాయి**

యరపతినేని కోసం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా వేచివున్న ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావుని, నరసరావుపేట ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు గారిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రచారంలో "సైకిల్ గుర్తుపై" ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరిని కోరడం జరిగింది. అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చి వైసీపీ నాయకులు అరాచకాలు చేసి అభివృద్ధిని మరిచారని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేస్తున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో 155 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలు తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతుందని అన్నారు. గురజాల నియోజకవర్గంలో కాసు మహేష్ రెడ్డి ఐదేళ్లలో దోచుకోవడం తప్ప... ప్రజలకు చేసింది ఏమీ లేదని... నిన్న రాత్రి పల్లెగుంత గ్రామంలో గ్రామస్తులు నిలదీస్తే సమాధానం చెప్పలేక నోరు మూసుకొని ప్రజలను విమర్శించడం సిగ్గుచేటని... మహేష్ రెడ్డి అహంకారానికి మే 13న ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రాగానే గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మరింత మంచి చేయబోతున్నామని, గురజాల మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దనమే తమ లక్ష్యం అని, రాబోయే 20 రోజులు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి నన్ను, ఎంపీ అభ్యర్థి లావుశ్రీకృష్ణదేవరాయలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలు ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జంగా కోటయ్య,గురజాల నియోజకవర్గ పరిశీలకులు కళ్ళం రాజశేఖరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వున్నం నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి తురక వీరస్వామి, పిడుగురాళ్ల మండలం జనసేన కన్వీనర్ కామిశెట్టి రమేష్, గురజాల నియోజకవర్గం జనసేనఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్, పిడుగురాళ్ల మండలంలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఒక్క అవకాశం ఇవ్వండి.....!

**ఎన్నికల ప్రచారం ఎలా సాగుతుంది. .?..** ఎన్నికల ప్రచారం ప్రతిరోజు అశేష జనవాహిని మధ్య సాగుతుంది. ఏకాలనీకి వెళ్లిన మాకు స్థానిక ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది. టిడిపితో పాటు జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్నికల ప్రచారంలో సంపూర్ణంగా భాగస్వామ్యాలవుతున్నారు. నియోజకవర్గంలో ఏ ఊరు వెళ్లిన ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు నన్ను తన కుటుంబ సభ్యుని లాగా ఆదరిస్తున్నారు.

**ఎమ్మెల్యే అభివృద్ధి చేశాం అంటున్నారు. ...?..** నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో చూసిన సమస్యలు తాండవిస్తున్నాయి. తాగునీరు,డ్రైనేజీ, ఆహ్వానపు రోడ్లు,పారిశుధ్యం,సాగునీరు తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మీరైనా పెదకూరపాడు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండని కోరుతున్నారు.టిడిపి ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి తప్పా వైసీపీ పాలల్లో చేసిన అభివృద్ధి శూన్యం.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు విఫలమయ్యారు. అభివృద్ధి ఏమి చేయకపోయినా అంతా తామే చేశామని అబద్ధాలు చెబుతూ ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు చూస్తున్నారు.

**మేనిఫెస్టో విడుదల ప్రభావం ఉందా...?..** ఇప్పటికే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్,బిజెపి ముఖ్య నేతలు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఆలోచింపజేస్తున్నాయి. యువతకు ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాల అవకాశాలు, మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, కుటుంబంలో ఎంతమంది ఉన్న వారిలో ప్రతి విద్యార్థికి ఏడాదికి 15,000 రూపాయలు,ప్రతి రైతుకు ఏట 20,000 ఆర్థిక సాయం వంటి పథకాలన్నీ ప్రజల గుండెలకు హత్తుకుపోయాయి ఎన్నికల మేనిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కూటమి గెలుపు తథ్యం.

**వైసిపి ఆగడాలని ఏరకంగా ఎదుర్కొంటారు.? ..** ఓటమి భయంతో వైసిపి నాయకులు టిడిపి,జనసేన, బిజెపినాయకులపై అన్యాయంగా కేసులు పెడుతూ కార్యకర్తలను బెదిరిస్తున్నారు. వైసీపీ నాయకుల దాడులను, కుట్రలను ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొంటాం.

**మిమ్మల్ని గెలిపిస్తే ప్రజలకు ఏం చేస్తారు. ....?...** ఇప్పటికే చాలా స్పష్టంగా చెప్పాం.అధికారంలోకి రాగానే త్రాగునీరు,ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తాం.డ్రైనేజీ,పారిశుధ్యం, రోడ్ల, అభివృద్ధి పనులకు కృషి చేస్తాం. టిడిపి పాలన చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన అమరావతి మండలంలోని వైకుంటపురం ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేస్తాం.పరిశ్రమలు తీసుకొచ్చి ఔట్సోర్సింగ్ నిరుద్యోగలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం కల్పిస్తాము.నియోజకవర్గ ప్రజలకు ఏకష్టం వచ్చినా నేను అండగా ఉంటా. ఓటర్లు ఆలోచించి ఒక్క అవకాశం ఇస్తే పెదకూరపాడు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తాను.


**Format C-1**

Name and address of candidate:BollaBrahmanaidu, S/o Hanumaiahaged 68 years, resident of Door No. 3-29-1, Velpuru village, Savalyapuram Mandal, Palnadu district, A.P.,

Name of political party:YuvajanaSramikaRythu Congress Party

Name of Election : General Assembly Election for A.P.State

*Name of Constituency: 99- Vinukonda Assembly Constituency

I, BollaBrahmanaidu, a candidate for theabovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Addl. Judicial 1st class Magistrate Court: Tuni | C.C.No: 382/2015 | Charge Sheet filed and it is under trial | U/S 6 and Rule 4 (1) and 6, Sec 6 Rule 3(1) (a), Sec 112, Rule 103, R/W Sec 2(1) and sec 92 of Factories Act 1948 This case is filed against the accused carrying on the manufacturing processes in the factory without obtaining valid license from the inspector of factories kakinada1 and the premises is taken into use by carrying on the manufacturing processes without obtaining plans, permission in writing approving the plans |
| 2. | Principal Junior Civil Judge Court Gudiwada | C.C.No: 511/2014 | Charge Sheet filed and it is under trial | U/s 21 (i) (iv)(b) 31 and 56, 41 and rule 61E, and sec 83 and rule 87 and sec 92of Factories Act 1948. This case is filed against the accused failed weld mesh guard to the v belt drive of IBT, separator and failed to get the examination of NH3 receiver tested by a competent person and produce certificate and failed to provide NH3 canister mask and self-contained breathing apparatus to the NH3 compressor operator and failed to maintain leave with wages to all the workers |
| 3. | Judicial First Class Magistrate Vinukonda | Cr. No. 65/2024 | Crime Stage | U/S 188 and 504 of I.P.C. This case is filed against the accused basing on the News clipping in Eenadu daily newspaper - content against Modal Code of Conduct |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court& date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | | Maximum Punishment Imposed |
|---|---|---|---|---|
| 1 | Judicial 1st Class Magistrate, Prathipadu | In STC 5/2015 | Sec.6, R.4(1) and (6), R.3(1)(a), Sec.112 and R.103, R/w Sec.2(1) punishable U/s. 92 of Factories Act. | Sentenced to pay fine of Rs. 5,000/- on 18.12.2020 and it is paid |

**FORMAT C-1**

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

Name and address of the candidate : **AMBATI RAMBABU, S/o. AVSR Anjaneyulu, Door No:4-20-28/2, Siddardha Nagar, Guntur**

Name of Poiltical Party : **Yuvajana Sramika Rythu Congress Party**

(Indipendent Candidates should write "Independent" here

**Name of Election Election for member of Legislative Assembly of A.P.2024 'Name of Constituency 98, Sattenapalll**

I, Ambati Rambabu (name of candidate), a candidate for the above Mentioned election, declare for public Information the following details About my criminal antecedents.

| S. No | Pending Criminal Cases | | | Details about cases on convicting for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and Status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of court & date(s) of order(s) | Description of offence(s) punishment imposed |
| 1 | I Addl_Junior Civil Judge, Sattenapalli | 8/2023 of Sattenapalli Town P.S 16.01.2023 Under Investigation | Punishable Under section 5 of Prize Chits & Money Circulations Schemes (Banning Act 1978 r/w 156(3) of Cr.PC. The Complaint alleged that the candidate has print & Adevertise, sell the banned lottery tickets in sattenapalli constituency for getting wrongful gain | Nil | Nil |

Sd/- **AMBATI RAMBABU**


# సుచరిత జోరు... ప్రచార హోరు..!

**మొదటిపేజి తరువాయి**

సంక్షేమ పాలన ఆవశ్యకతను వివరిస్తూ ప్రచార జోరు పెంచారు. గడప గడపకు వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. అవ్వాతాతల ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులతో , అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లే తల్లులతో మధ్యాహ్న భోజన పథకం , జగనన్న గోరు ముద్ద అమలవుతున్న తీరు గురించి అడిగి తెలుసుకుంటున్నారు. అవ్వాతాతలకు ,దివ్యాంగులకు అందుతున్న సామాజిక పెన్షన్లు గురించి, అమ్మ ఒడి, విద్యాదీవెన తదితర సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులతో చర్చ చేస్తున్నారు.

**మే 13 ఎన్నికలకు వైసీపీ క్యాడర్ సిద్ధం:** ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా సుచరిత సాగిస్తున్న ప్రచారానికి వైసీపీ శ్రేణులు ముగ్దులు అవుతున్నారు. తమ నాయకురాలి విజయ సంకల్పానికి తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. సుచరిత పోరాట పటిమను చూసి తాడికొండ వైసీపీ శ్రేణుల్లో నూతనుత్సాహం, ఉత్తేజం తొణకిసలాడుతుంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం వున్న నాయకురాలు, మంచి మనసున్న లీడర్ తాడికొండ వైసీపీ అభ్యర్థిగా రావడం తమ అదృష్టంగా వైసీపీ క్యాడర్ భావిస్తుంది. ఉదయం 8 గంటల నుండి రాత్రి పొద్దుపోయేవరకు నిత్యం ప్రజలతో మమేకం అవుతున్నారు. మే 13 న జరిగే ఎన్నికలకు వైసీపీ క్యాడర్ ను సుచరిత సమాయత్తం చేస్తున్నారు. బూత్ స్థాయిలో వైసీపీ పార్టీని , క్యాడర్ ని బలోపేతం చేస్తున్నారు. మే 13 వ తేదీన జరిగే ఎన్నికల్లో తాడికొండ నియోజకవర్గం నుండి సుచరితను భారీ మెజారిటీతో విజయం అందించేందుకు వైసీపీ క్యాడర్ , సంక్షేమ పథకాల లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు.

**జగనన్న మళ్ళీ కావాలి.. మళ్ళీ రావాలి,...** బడుగు బలహీన వర్గాలను , సంఖ్యాపరంగా అతిచిన్న కులాలనుకుడా గుర్తించి ప్రాతినిధ్యం కల్పిస్తూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేని సామాజిక న్యాయాన్ని అమలుచేస్తున్న సమసమాజ స్థాపకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని సుచరిత కొనియాడారు. జగనన్న మళ్ళీ కావాలి , మళ్ళీ రావాలని పిలుపునిచ్చారు. నిరుపేద కుటుంబాల జీవన ప్రమాణాలను పెంచడమే అసలైన అభివృద్ధి అని నమ్మి మునుపెన్నడూ లేనంత సంక్షేమాన్ని జగనన్న అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఇన్ని సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి ఎక్కడా లేరని, అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. పెన్షన్లు ఇంటి వద్దకు రావాలన్న, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా జగనన్న తిరిగి ముఖ్యమంత్రి అయి తీరాలని స్పష్టం చేశారు.

డబ్బు మూటలతో వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త డబ్బు మూటలతో కొందరు ఎన్నికల్లో గెలవాలని దిగారు. ఓడిపోయాక తిరిగి విదేశాలకు వెళ్ళిపోతారు.ప్రజలకు ఇక కనిపించరు.ఇటువంటి వారితో ఎన్నికల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కరోనా వంటి మహమ్మారి విరుచుకు పడినప్పుడు ఒక్క తెలుగుదేశం నాయకుడు కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారని సుచరిత స్పష్టం చేశారు. కరోనా కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా సంక్షేమ పథకాలు అందించి జగనన్న పేదలను ఆదుకున్నారని పేర్కొన్నారు. దళితుల్లో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అన్న చంద్రబాబు రాజధాని అమరావతిలో ఆ దళితుల భూములునే చెరబట్టారని అన్నారు. దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాల్సిన నాటి టీడీపీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఇందుకు పూర్తి సహాయ సహకారాలు అందించారని అన్నారు. దళితుల భూములు ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందని భయపెట్టి అయిన వాళ్ళకి కట్టబెట్టారని తెలిపారు. దళితులను అన్యాయం చేసిన శ్రావణ్ కుమార్ తిరిగి అదే దళితుల దగ్గరకు ఓట్లడిగేందుకు ఎట్లా వస్తారని ప్రశ్నించారు. మే 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో 2 ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటితో ఎమ్మెల్యేగా తనను , ఎంపీగా రోశయ్యను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# దళితుల ఆత్మ గౌరవం జగన్

**మొదటిపేజి తరువాయి**

జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, మంత్రి విడదల రజిని మాట్లాడుతూ, గతంలో సంపన్న వర్గాల పిల్లలకు మాత్రమే సొంతమైన కార్పొరేట్ స్థాయి ఇంగ్లీష్ మీడియం విద్య, వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అణగారిన వర్గాలకు సైతం ఉచితంగా అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. ఫలితంగా దళిత, గిరిజన వర్గాలకు చెందిన పిల్లలు బాల కార్మికులుగా మారకుండా ఉన్నత చదువుల బాట పట్టారని తెలిపారు. విద్యారంగంలో సీఎం జగన్ ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన సంస్కరణల వలన ప్రధానంగా లబ్ధిపొందుతుంది దళిత జాతి పిల్లలే అన్నది అక్షర సత్యమని వారు వివరించారు నిరుపేదలైన నిమ్న వర్గాలకు చెందిన ప్రజలు లోగడ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరగాల్సి వచ్చేదనీ.. సిఫార్సు కోసం పెత్తందారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదనీ.. వారు గుర్తు చేశారు. అయితే ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రవేశపెట్టిన సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ఫలితంగా నేడు ప్రభుత్వ సిబ్బందే స్వయంగా అందరి ఇళ్ళకు వెళ్ళి పథకాల ఫలాలు అందించి వెళుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పక్కాగా అమలవుతున్న సామాజిక న్యాయానికి ఇదే చక్కని ఉదాహరణ అని వారు పేర్కొన్నారు. అలాగే ఇళ్ళ స్థలాల కోసం, రుణాల కోసం రోడ్డెక్కి రోజుల తరబడి ఆందోళన చేపట్టాల్సిన అవసరం లేకుండానే అన్నింటినీ అమర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌ను వారు అభివర్ణించారు. ఇవన్నీ ఒక ఎత్తయితే మరణంలోనూ అంటరానితనం అనుభవిస్తూ.. అవమానాలను దిగమింగుకుంటూ.. అయినవాళ్ళను రోడ్లు, రైలు పట్టాల పక్కన దిక్కులేని అనాథల్లా పూడ్చి పెడుతున్న అత్యంత బాధాకరమైన దుస్థితి నుంచి మాదిగ జాతిని బయటేసే రీతిలో ప్రతి దళిత వాడకు ఎకరం చొప్పున స్మశాన వాటికకు ప్రత్యేకంగా భుమి కేటాయించి దళితుల ఆత్మాభిమానం కాపాడిన దళితుల ఆత్మ గౌరవం ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని కొనియాడారు. అందుకే ఆత్మాభిమానం గల ప్రతి మాదిగ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ నిజాలన్నింటినీ మాదిగ జాతి నిశితంగా పరిశీలించాలని వారు కోరారు. నిత్యం చస్తూ బ్రతుకుతూ, అడుగడుగునా అవమానాలతో కూడిన పెత్తందారీ పాలన కావాలో... ఆత్మ గౌరవంతో కూడిన అభివృద్ధి సంక్షేమ సుపరిపాలన కావాలో... తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వారు తెలిపారు. అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు మేలు చేసిన వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యే వరకు ఎత్తిన జెండా దించకుండా ముందుకు సాగాలని లేళ్ళ అప్పిరెడ్డి, విడదల రజిని పిలుపునిచ్చారు. నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ, యమ్మార్పీయస్ పుట్టుకకే కీలకమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదని తేల్చిచెప్పారు. నవ్యాంధ్ర యమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షుడు సుంకర నాని, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆకాశ్, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిశపోగు భరత్, రాష్ట్ర కార్యదర్శి గాలిముట్టు గురవయ్య, జిల్లా యువసేన అధ్యక్షుడు ధూపాటి అనిల్, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ గుంటూరు నగర అధ్యక్షుడు దర్శనపు బాబు, గుంటూరు పశ్చిమ అధ్యక్షుడు పల్లెపోగు దేవా తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంలోకి వస్తే ఇంటింటికి పింఛన్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎన్ డి ఏ కూటమి టిడిపి అభ్యర్థి రామాంజనేయులు సూచించారు. శనివారం గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, మల్లి, సురేష్, అవినాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర సురేష్ అవినీతి తిమింగళం



తుళ్లూరు మేజర్ న్యూస్ : కత్తెర సురేష్, భార్య హేనీ క్రిస్టినా దంపతులు ఇద్దరూ అవినీతి తిమింగలాలని వైసీపీ నేత బరిగెల కోటేష్ విమర్శించారు. శనివారం తుళ్లూరు హెచ్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో మీడియాతో మాట్లాడు తూ కత్తెర సురేష్ దంపతులపై ఆయన విరుచుకుపడ్డారు. అవినీతిపరుడు దుర్మార్గుడు తనకున్న నలుగురు పిల్లలను కూడా పెంచుకోలేని అసమర్థుడు కత్తెర సురేష్ అని తీవ్రస్థాయిలో విమర్శించారు. విదేశాల నుండి హార్వెస్ట్ ఇండియా సంస్థ పేరుట ఎన్నో మోసాలు చేశాడని వాటిని రక్షించుకోవడం కోసం పార్టీలు మారే నీచ సంస్కృతి కత్తెర సురేష్ దని అన్నారు. తప్పుడు అఫిడవిట్ ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేశారని ఆరోపించారు. తక్షణమే జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపరులైన కత్తెర దంపతులను చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకోవడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు నేను చేసే ఆరోపణలు నిరూపించేందుకు సాక్షాలతో వస్తానని ఎప్పుడైనా ఎక్కడైనా కత్తెర దంపతులతో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో 175 కి 175 సీట్లు జగన్మోహన్ రెడ్డి విజయం సాధించ పోతున్నాడని ఆయన వివరించారు.

# అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి




గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ స్వామి కళావేదికపై శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన శాస్త్రీయ సంగీత కచేరి ప్రేక్షకులను అలరింపజేసింది. ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ తాడేపల్లి లోకనాథశర్మ తమ గాత్రధారణలో పలువురు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. వయోలిన్‌పై గాయత్రీవరేణ్య, మృదంగంపై పెరవలి జయభాస్కర్ వాయిద్య సహకారం అందించారు. జమ్ములమడక బాలత్రిపురసుందరి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వల్లూరి క్రిష్ణకిషోర్, ఉపాధ్యక్షులు యస్. గిరిజాశంకర్, కోశాధికారి రవీంద్ర తదితరులు పాల్గొని కళాకారులను సత్కరించారు.

# ఆర్ విఆర్ జెసి ఆధ్వర్యంలో సాంకేతిక సదస్సు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు చౌడవరం ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాంకేతిక సదస్సు జరగనుంది. సదస్సుకు సంబంధించి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్తల అనుభవాలు, ఆలోచనలు, చర్చల ద్వారా ఉపయోగపడతాయని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ అన్నారు. భారతదేశంలో నిర్వహించే తొలి అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు అమెరికాలోని ప్రధాన కార్యాలయం నుండి తమ కళాశాల ఐఈఈఈ, ఐఈఎస్ , స్టూడెంట్ చాప్టర్‌కు బాధ్యతలను కేటాయిస్తూ నిధులు విడుదల అందజేయడం గర్వకారణమని పేర్కొన్నారు. జులై 25 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు – మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని, బేగంపేటలో గల ప్లాజా హెూటల్ లో జరగనున్న ఐ ఈఈఈ, ఐఈఎస్ , స్టూడెంట్ అండ్ యంగ్ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ – 2024 కార్యక్రమానికి సంబంధించిన ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను, వెబ్ సైట్ ను శనివారం నాడు కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ చేతుల మీదుగా ప్రారంభించి, పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్ – అవకాశాలు, సవాళ్లు మరియు పరిష్కారాలు," అనే ప్రధాన అంశం పై అంతర్జాతీయ సదస్సు జరగనుందని చెప్పారు. స్మార్ట్ గ్రిడ్, ఇండస్ట్రీ 4.0, సైబర్సెక్యూరిటీ, రోబోటిక్స్ మరియు ఇతర అత్యాధునిక సాంకేతికతల వలన వచ్చే లాభాలు మరియు ఉపయోగాలపై చర్చలు జరుగుతాయని మరియు వివిధ దేశాల నుండి వచ్చే ప్రముఖ శాస్త్రవేత్తలచే నిర్వహించనున్నట్లు తెలిపారు. నెట్వర్కింగ్ మరియు కెరీర్ పురోగతికి కావాల్సిన సాంకేతికతను అందుకోవడానికి విద్యార్థులకు, యువ నిపుణులకు ఈ సదస్సు ఉపయోగ పడుతుందని మరియు తమ కళాశాల ప్రతిభను ప్రపంచదేశాలకు ఈ కార్యక్రమం ద్వారా పరిచయం చేస్తుండడం ఆనందదాయకమని కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అమెరికా లోని ప్రధాన కార్యాలయం నుండి ప్రెసిడెంట్: ప్రొఫెసర్. మిలోస్ మానిక్ మరియు వైస్ ప్రెసిడెంట్ డా. ఆంటోనియో ల్యూక్యూ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని, వీరితో పాటుగా వివిధ దేశాల నుండి 86 మంది ప్రతినిధులతో కూడిన బృందం రానున్నట్లు వివరించారు. ఈ సదస్సులో పాల్గొనే వారు పేర్ల నమోదుకు మరియు వివిధ వివరాల కొరకు https://syp.ieee-ies.org/ వెబ్ సైట్ ను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అకడమిక్ అండ్ ఆర్,డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్ పర్సన్ డా. పి. త్రిపుర, ఐ ఈ ఎస్ స్టూడెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయం...హెూరెత్తిన ప్రచారం



మంగళగిరి,మేజర్ న్యూస్: రాష్ట్రంలోను.. మంగళగిరిలోను వైఎస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయమని మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య అన్నారు.మంగళగిరి నగర పరిధిలో 8,9 వార్డు లోని ఎల్బీనగర్,ఇప్పటం రోడ్డు ప్రాంతంలో శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మురుగుడు లావణ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే అన్ని వర్గాల వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సంక్షేమ పథకాలు జగనన్న ఇస్తుంటే.. రాష్ట్రం నాశనం అవుతుందన్న చంద్రబాబు ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేయాలంటే దేశ బడ్జెట్ కావాలని చెప్పారు.గత ఐదేళ్లలో ప్రజలకు జరిగిన మేలును,ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేశారు.మన కుటుంబాలు,పిల్లలు భవిష్యత్తు బాగుండాలంటే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు వర్తింపజేశారన్నారు. భవిష్యత్ లోను అన్ని సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను, ఎంపీ గా కిలారి రోశయ్య ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల,చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవి,వైఎస్సార్సీపీ నాయకులు మురుగుడు సత్యం తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఆకట్టుకున్న శ్రీకృష్ణార్జున యుద్ధం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఈశ్వర వరప్రసాద పరిషత్ నిర్వహణలో శనివారం ప్రదర్శించిన శ్రీకృష్ణార్జున యుద్ధం పౌరాణిక పద్యనాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత రంగస్థల, సినీ నటుడు, రచయిత, దర్శకుడు వై.యస్. క్రిష్ణేశ్వరరావు, పుడమి గ్రూప్ అధినేత ముద్దవరపు సురేష్, ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, సంస్థ నిర్వాహకులు మోదుగుల రవికృష్ణ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ లక్ష్మీనరసింహ నాట్యమండలి, ధర్మపురి వారిచే చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు రచనకు డాక్టర్ సంగనభట్ల నరసయ్య దర్శకత్వం వహించిన శ్రీకృష్ణార్జున యుద్ధం పౌరాణిక పద్యనాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో డాక్టర్ సంగనభట్ల నరసయ్య, కొరిడె నరహరిశర్మ, కాసర్ల వెంకటరమణశర్మ, బొజ్జ రాజగోపాలశర్మ, సంగనభట్ల రామకృష్ణయ్య లు చక్కని హావభావాలు పద్యాలను రాగయుక్తంగా ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. కొల్లేటి రమేష్ సంగీత సహకారాన్ని అందించారు.

# పెమ్మాసాని,మనోహర్ ను గెలిపించండి



తెనాలి, మేజర్ న్యూస్: మాదిగలకు అన్యాయం చేసే వైసీపీకి బుద్ధి చెబుతామని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు.రూరల్ మండలం కొలకలూరులో తెదేపా, జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలతో కలసి ఎమ్మార్పీఎస్ సంఘాలు మద్దతు తెలిపి దలితవాడలో బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు అనంతరం ప్రచారం చేసి కూటమి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఉన్నం ధర్మారావు మాదిగ మాట్లాడుతూ మాదిగలను మోసం చేస్తున్న వైసీపీని ఓడించి గద్దెదింపి మాదిగలకు న్యాయం చేసే తెదేపా, జనసేన,బీజేపీలను గద్దెనెక్కిస్తామన్నారు.గ్రామ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి మాట్లాడుతూ ప్రజల అభివృద్ధికి పాటుపడే కూటమిని గెలిపించాలని ఎస్సీ కాలనిలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి ప్రచారం చేసామన్నారు.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వేమూరి సుధీర్ మాదిగ మాట్లాడుతూ అన్ని విషయాలలో మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రోజులు అతిత్వరలోనే ఉన్నాయన్నారు.మా నాయకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నియోజకవర్గంలో పెమ్మసాని చంద్రశేఖర్ ని,మనోహర్ గెలిపించే బాధ్యత అందరిపైన ఉందన్నారు.ఈ ప్రచారం కార్యక్రమంలో గుంటూరు కృష్ణ మోహన్,డోగిపర్తి శైలజ, ఉన్నం రాంబాబు, సుద్దపల్లి మురళీధర్,ఆరంబాక నాగేశ్వరరావు, కొలకలూరి క్రిష్,సౌపాటి కొటేశ్వరి,ఆలపాటి కరుణ,సుద్దపల్లి ప్రశాంత్,తోట నరేంద్ర పాల్గొన్నారు.

# వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణ గెలిపించాలంటూ కుటుంబ సభ్యుల ప్రచారం



పొన్నూరు మేజర్ న్యూస్ : అంబటి మురళి కృష్ణ మరియు కిలారీ వెంకట రోశయ్య లను గెలిపించాలని కోరుతూ అంబటి మురళీకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు కౌన్సిలర్లు స్థానిక 4, 5, 25 ,27 వార్డులలో శని వారం విస్తృత ప్రచారం చేశారు.పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణను గెలిపించు కోవటం ద్వారా పట్టణ అభివృద్ధి తో పాటు సంక్షేమ పాలనకు బాటలు వేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన రావాలంటే లను గెలిపించాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాక్షస పాలన తిరిగి మొదలవుతుందని సంక్షేమ పథకాలను ఎత్తివేస్తారని వారు తెలిపారు. నారా చంద్రబాబు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కే అలవాటు ఉన్నదని కల్లబొల్లి మాటలు వినవద్దని చెప్పిన పథకాలు ఏనాడు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర భవిష్య త్తు బాగుండాలంటే తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించాలని వారి కోరారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో సమూలమైన మార్పులు తీసుకురావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యాన్ని దగ్గర చేయడంతో పాటు వ్యవసాయ రంగంలోని రైతులకు ,వ్యవసాయ కూలీలను ఆదుకున్నారని వారు అన్నారు. పేదలకు సంక్షేమ పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వాడు తెలిపారు .పేదలకు సర్కారు బడుల ద్వారా ఇంగ్లీష్ విద్య, అమ్మ ఒడి ఉన్నత చదువులు చదివే విద్య పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన విదేశీ విద్య అందించడం ద్వారా వారి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ప్రతిసారి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను కొనసాగించడంతోపాటు వాటి స్థాయిని మరింత పెంచే విధంగా రూపొందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ను ఒక బైబిల్ గా భగవద్గీతగా ఖురాన్ గా భావిస్తూ తప్పకుండా నూటికి నూరు శాతం అమలుపరిచే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల ద్వారా సుపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందటంతో పాటు వారికి మంచి జరుగుతుందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంబటి మురళీకృష్ణ ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య లను గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబటి మురళి కృష్ణ కుటుంబ సభ్యులు ప్రత్యూష, సందీప్ ,ప్రశాంతి లతోపాటు మాజీ కౌన్సిలర్లు షేక్ షర్మిల మొహమ్మద్ సలీమా బేగం, అనిల కుమారి, బోయిన నాగరాజు ఏఎంసీ చైర్మన్ ఆకులు వెంకటేశ్వరరావు ,షేక్ నాజర్ , ముల్లా కరీం , షేక్ మునీర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇదెక్కడి న్యాయం?



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'ఎన్నికల అధికారుల పర్యవేక్షణలోనూ నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయి. వృద్ధుల నుంచి సేకరిస్తున్న ఓట్ల సేకరణ సజావుగా సాగడం లేదు, బాక్సులకు సీల్ లేకుండా అధికారులు ఓట్లను సేకరిస్తున్నారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు, ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు గారు కలెక్టర్ బి. వేణుగోపాల రెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడులో శనివారం వెలుగు చూసిన పలు ఘటనలపై పెమ్మసాని, రామాంజనేయులు స్పందించారు. కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లిన ఆ ఇరువురు నాయకులు కలెక్టర్ ను కలిసి జిల్లాలో జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో ఇరువురు నాయకులు మాట్లాడారు. వివరాల్లోకి వెళితే.... లేమల్లెపాడులో పలువురు ఉద్యోగులు స్థానిక వృద్ధుల నుంచి 12 డి ఫారం ఓట్లను సేకరించారు. అయితే ఆ ఓట్ల బాక్సులకు ప్రభుత్వ సీల్ లేకుండా కేవలం చిన్న చిన్న తాళాలతో ఉండటం పలువురు స్థానికులు గమనించారు. అదే విషయాన్ని స్థానికులు అడుగగా అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక మీడియా వ్యక్తులు కవరేజ్ నిమిత్తం అక్కడకు వెళ్లగా అధికారులు మీడియా ప్రతినిధులను అడ్డుకోవడంతో స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. విషయం తెలుసుకున్న నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి రామాంజనేయులు, పెమ్మసానితో కలిసి కలెక్టర్ ను కలిశారు. అలాగే బ్యాలెట్ నమూనా కరపత్రాలను తీసుకువెళ్తున్న పలు వాహనాలను సంబంధిత అధికారులు ఆపి, స్టేషన్లకు తరలించిన పై ఇరువురు నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎన్నికల ఖర్చులో చూపించిన బ్యాలెట్ నమూనాల కరపత్రాలు, వాహనాలను నియోజకవర్గంలో పలుచోట్ల అధికారులు ఆపుతూ స్టేషన్లకు తరలించడం ఎంతవరకు సమంజసమని రామాంజనేయులు ప్రశ్నించారు. అలాగే తూర్పు నియోజకవర్గం లో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ వివరాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అందించకపోవడాన్ని కూడా తమ ఫిర్యాదులో భాగంగా నాయకులు వివరించారు. దీంతో సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన కలెక్టర్ వృద్ధుల ఓట్ల సేకరణలో కచ్చితంగా ప్రభుత్వ సీల్ ఉండాల్సిందేనని, అలా జరగని నేపథ్యంలో చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. లేమల్లెపాడులో జరిగిన ఈ ఘటనపై తక్షణమే తనకు రిపోర్టు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. 'అయితే పోస్టల్ బ్యాలెట్ వివరాల అందజేత అనేది ఎన్నికల ముందు ఇవ్వాలా! తర్వాత ఇవ్వాలా! అన్న అనుమానాలను సంబంధిత ఆర్.ఓ వ్యక్తం చేశారని కలెక్టర్ మాకు వివరించారు. అదే విషయాన్ని తాము పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.' అని కలెక్టర్ తెలిపిన వివరాలను విలేకరులతో మాట్లాడుతూ రామాంజనేయులు తెలియజేశారు.

# వైసిపి చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి, కావటి కి మద్దతుగా మాదిగ మహాసేన ప్రచారం

గుంటూరు, మేజర్ న్యూస్ : చిలకలూరిపేట నియోజకవర్గంలో మాదిగలు అందరి మద్దతు కావటి మనోహర్ నాయుడు కి ఉంటుందని మాదిగ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి పాటి ప్రేమ్ కుమార్ చెప్పారు చిలకలూరిపేట నియోజకవర్గంలో మాదిగ మహాసేన వైస్సార్సీపీకి మద్దతుగా రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఈరోజు చిలకలూరిపేట నియోజకవర్గ ంలో గోవిందపురం గ్రామంలో మాదిగ పల్లెలో శనివారం గడప గడపకు ,ప్రచారం మరియు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది స్థానికు లు అందరూ మాదిగ మహాసేన వెంట ఉంటూ వైఎస్సీపీకి సంఘీభావం తెలియపరిచారు అదేవిధంగా మాదిగలంతా వైఎస్ఆర్ సీపీకే ఓటు వేయాలని కరపత్రాలను ప్రతి మాదిగ కుటుంబానికి చేరుస్తూ ప్రేమ్ కుమార్ గారు మాదిగ ప్రజలకు అవగాహన కల్పిస్తూ నారు జగన్మోహన్ రెడ్డి గారు మాదిగలకు చేసిన పథకాలును, మాదిగలకు ఇచ్చిన మినిస్టర్స్,



చైర్మన్లు,కు పెద్ద పీఠం వేశారని మరలా ముఖ్యమంత్రిని జగన్ మోహన్ రెడ్డి గారిని సీఎం గా గెలిపించుకోవాలని , అదే రాక్షసి పాలన లో టిడిపి నేతలది పెత్తందారి స్వభావం తెలుగుదేశంలో పార్టీలో ఏ మాదిగ కుటుంబానికి భవిష్యత్తు ఉండదని ఆ పార్టీ నేతలు అందరూ ది పెత్తందారి మనస్తత్వంని అని మాదిగల జీవితాలు బాగుండాలంటే మరల వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మాదిగలకు మంచి భవిష్యత్తు ఉండాలంటే వైసిపి రావాలని అని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో, చిలకలూరిపేట నియోజక వర్గంలో మాదిగ మహాసేన అధ్యక్షులు, ఒడియాల చెంచయ్య, వంకాయల పాటి సాల్మన్, కొండేపాటి ఎలీషా, ముట్లూరు నాగరాజు, పత్తిపాటి చిన్న వీరయ్య, అమ ర్తపూడి ప్రేమయ్య , పరుచూరి నిలయ, పత్తిపాటి నాగయ్య, గొర్రె పాట దాసు,మాదిగ మహాసేన పలనాడు జిల్లా అధ్యక్షుడు రుద్రపోగు రమేష్ ,మాదిగ మహాసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు కూచిపూడి గోపి,చిలక రమేష్, దొప్పు లపూడి ఎలమంద, కోదమాల వినయ్,మరియు తదితరులు పాల్గొన్నారు

# వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను కొనసాగించుకోవాలి



పొన్నూరు మేజర్ న్యూస్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన పున ప్రతిష్టించుకునేందుకు ప్రతి ఒక్కరూ వైకాపా అభ్యర్థులను ఓట్లేసి గెలిపించుకోవాలని వైయస్సార్సీపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చేబ్రోలు మండలపరిధిలోని గొడవర్రు గుండవరం శ్రీరంగాపురం తోట్లపాలెం గ్రామాలలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ప్రచారంలో అడుగడుగునా పూలమాల లు పూలవర్షంతో హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. వైకాపా అభ్యర్థు లను ఓట్లు వేసి గెలిపిస్తే పొన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోతాన న్నారు . గ సంక్షేమం అభి వృద్ధి రెండు కళ్ళగా ముందుకు తీసుకు పోతు న్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన తిరిగి కొనసా గించేందుకు ప్రజలు సిద్ధం గా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే ఎన్నికలని, పేదల సంక్షేమం కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయాలని ఆయన కోరారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు విద్య ,వైద్యం, వ్యవసాయ రంగాలలో సమూలమైన మార్పులు తీసుకుని వచ్చి పేదలకు ఇంగ్లీష్ విద్య అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. వృద్ధులకు పెన్షన్లు రైతులకు రైతు భరోసా పంట రుణాలు , గిట్టుబాటు ధరలు కల్పించడం ,విద్యార్థులకు అమ్మ ఒడి ఫీజు రియంబర్స్మెంట్ మహిళలకు ఆసరా డ్వాక్రా రుణమాఫీ తదితర పథకాలను అమలు చేయడం ద్వారా పేదల పక్షాన నెల నిలిచిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తిరిగి ఓట్లు వేయడం ద్వారా సంక్షేమ పాలన పునప్రతిష్ఠించుకోవాలని ఆయన కోరారు. పొరపాటున టిడిపికి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని ఆయన పేర్కొన్నారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు ప్రతి ఒక్కరూ ఆలోచించుకొని ఓటు వేయాలని ఆయన కోరారు. ఓట్లు వేసి గెలిపిస్తే పొన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే ఎన్నికలలో ప్రజల తీర్పు పేదల వైపే ఉంటుందని ఆయన పేర్కొన్నారు . ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధపల్లిలో ప్రచారం చేపట్టిన ధూళిపాళ్ల కుమార్తె నాగ వైదిపి



పొన్నూరు మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా చేబ్రోలు మండలం లోని సుద్దపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన ప్రకటించిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, %ఽ% సూపర్ 6 లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ మహిళలకు, యువతకు మరియు ప్రజలకు తెలియపరుస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కుమార్తె నాగ వైదేప్తి మరియు తెలుగు దేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సుద్దపల్లి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఓటుతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలం - గల్లా మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : క్యాష్,క్యాస్ట్ ను అడ్డుపెట్టుకొని అక్రమంగా గెలవాలని చూస్తున్న జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, బీజేపీ , జనసేన ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి కోరారు. శనివారం గుంటూరు 42వ డివిజన్ యస్.వి.యన్ కాలనీలో ఎన్నికల ప్రచారం మరియు స్థానిక ప్రజలతో సమావేశమయ్యి ఈ సారి ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ఏపిలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని, ఓటు వేసే ముందు ఒకే క్షణం ఆలోచించి ఓటు వేయాలని, లేకపోతే రాష్ట్రం చాలా నష్టపోతుందని తెలిపారు. గత 5సంవత్సరాల్లో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అన్ని వర్గాలు నష్టపోయాయని మాధవి గుర్తు చేసారు. కాబట్టి స్వర్ణయుగం చూడాలంటే టీడీపీని గెలిపించాలని మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో లంకా ఉదయ్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, పెమ్మసాని రవి, నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెల్లిలకు యావత్ సమాజం రుణపడి ఉంటుంది



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సూర్యదయం కాకముందే విధుల్లో చేరి ప్రజలు విసర్జించిన మాలమూత్రాలను , చెత్తాచెదారాన్ని తొల గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారి శుద్ధ్య కార్మికులకు , రెల్లి సామాజిక వర్గానికి యావత్ సమాజం రుణపడి ఉంటుందని ఉమ్మడి టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం రెల్లి రాష్ట్ర యువనేత సోమి ఉదయ్ కుమార్ , రాష్ట్ర కార్మిక సంఘ నేత సోమి శంకరరావులు ఆయనను మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడు తూ పారిశుద్ధ్య , ఒప్పంద కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఐదేళ్లలో నెరవేర్చలేదని విమర్శించారు. కార్మికుల కష్టాలపై , సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. తాము అధికారంలోకి రాగానే కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర కార్మిక సంఘ నేత సోమి శంకరరావు మాట్లాడు తూ రెల్లి కులాన్ని తాను స్వీకరిస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించటం మా ఆత్మగౌరవాన్ని ఇనుమడింప చేసిందన్నారు. జనసేనాని పిలుపుమేరకు కూటమి అభ్యర్థుల విజయానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెల్లిలు కృషి చేస్తున్నామని శంకరరావు అన్నారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి , నాజర్ వలి , నాదెండ్ల రాము , సాయి , పులిగడ్డ గోపి , నాయక్ , మిద్దె నాగరాజు , ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## గునపాలకు కూడా భయపడని గుండె ఇది

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'యథా నాయక.. తథా కార్యకర్త అన్నట్టు ఉంది ఈ వైసీపీ కార్యకర్తల వ్యవహారం చూస్తూ ఉంటే. మా మీద గులకరాలు విసిరితే ఏమొస్తుంది బ్రదర్! మీ జగన్ లాగా గులకరాయి వ్యవహారాలు మీరూ మొదలు పెట్టారా? గులకరాయి కాదు గునపాలు ఎదురొచ్చినా భయపడే గుండె కాదు ఇది.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల పర్యటనలో భాగంగా గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు నగరంలోని తూర్పు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నజీర్ అహ్మద్ గారితో కలిసి నియోజకవర్గంలో గల వెంకటాద్రి పేట, నెహ్రూనగర్, మోతిలాల్ నగర్, ఇజ్రాయిల్ పేట, గాంధీనగర్, పాత గుంటూరు, వినోబా నగర్, పొన్నూరు రోడ్, లాంగ్ సెంటర్, సంఘటిగుంట, లాలాపేట, గుంటూరు వారి తోట, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, శనక్కాయల ఫ్యాక్టరీ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయని ప్రజలు కూటమి నాయకుల ఆగమనాన్ని స్వాగతించారు. వీధి వీధినా స్వాగత సుమాంజలితో ఆహ్వానించారు. రోడ్ షోలో భాగంగా ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను పెమ్మసాని అడిగి తెలుసుకున్నారు.

## సంక్షేమ పథకాలు ఆపేసే కుట్ర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వచ్చే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండకపోతే.. ఈ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసే శక్తులు అధికారంలోకి వచ్చే ప్రమాదం ఉంటుందని, ఇప్పటికే సంక్షేమ పథకాలన్నీ ఆపేసే ఎత్తుగడలో టీడీపీ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని పేర్కొన్నారు. స్థానిక 25వ డివిజన్‌లో శనివారం మనతో మన రజినమ్మ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథకాలన్నీ ఇలాగే కొన సాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని చెప్పారు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను నిలిపేసే కుట్రలకు పాల్పడుతు న్నారని పేర్కొన్నారు. ఇప్పటికే పింఛన్లు వృద్ధులకు దక్కుండా చేశారని, ఇప్పుడు డీబీటీ ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాలు కూడా దక్కకుండా అడ్డుకునే కుతంత్రాలకు తెరతీశారని దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడు అలవిగాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు అన్నీ తెలుసని, వచ్చే ఎన్నికల్లో బాబుకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబు విషపు కౌగిలి అందరికీ తెలుసు శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విషపు కౌగిలి గురించి అందరికీ తెలుసనని చెప్పారు. ఆ వలలో చిక్కుకుంటే కొండ చిలువ నోట్లో తల పెట్టినట్టేనని తెలిపారు. చంద్రబాబు నాయుడు గత చరిత్ర తెలిసినవారెవరూ ఆయనకు ఓట్లేయరి తెలిపారు. జగనన్న సభలకు మండుటెండల్లో మిట్టమధ్యాహ్నం కూడా జగనన్న సభలకు వస్తున్న జనాల్ని చూసి విపక్ష నేతలు బెంబేలెత్తుతున్నారని, ఓటమి భయం చంద్రబాబు, లోకేష్ మాటల్లో స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా చంద్రబాబునాయుడికి లేదు ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన పెద్దమనిషి తనకంటూ చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా లేదని ఎమ్మెల్సీ ఏసు రత్నం దుయ్యబట్టారు. చివరకు జగన్ చేసిన వన్నీ తానూ చేస్తానని, అంతకంటే ఎక్కువ చేస్తానని ఆయన చెబుతున్నాడంటే.. ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. మొన్నటిదాకా వలంటీర్లను తిట్టిన వారే ఇప్పుడు ఆ వ్యవస్థను తామూ కొనసాగిస్తామంటున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం అని అన్నారు. తొలుత 25వ డివిజన్ పరిధిలోని జోసఫ్ నగర్, కొత్తకాలనీ ప్రాంతాల్లో మంత్రి రజిని పర్యటించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరుణకుమారి, ఆయా డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలో చేరిక





దాచేపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని కేసానుపల్లి గ్రామంలోని ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఐదు కుటుంబాలు వైసీపీ పాలన పట్ల విసుకు చెంది , పార్టీ సిద్ధాంతాలు నచ్చక , ఎస్సీ , ఎస్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,గురజాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో శనివారం పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వినుకొండ వజ్రం , మందా ప్రశాంత్ , వినుకొండ విజయ్ , వినుకొండ పాపారావు , వినుకొండ సురేష్ లు వైసీపీని వీడి టిడిపిలో కి చేరడం జరిగింది. పార్టీ కండువా కప్పి పార్టీ బోలోపేతానికి కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు నెల్లూరి రామకోటయ్య , చెట్టిపోగు ఏసు పాదం , వినుకొండ సుధీర్ కుమార్ , శ్రీపతి ప్రసాదు , చెట్టిపోగు దేవా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్డీఏ కూటమి గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పులో ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్( రోడ్ షో ) ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంకటాద్రి పేట - నెహ్రూనగర్ మెయిన్ రోడ్ - మోతిలాల్ నగర్ - యస్.వి రంగారావు బొమ్మ సెంటర్, ఇజ్రాయెల్ పేట, ఆర్.టి.సి కాలనీ, -గాంధీనగర్, నందివేలుగు రైల్వే గేట్ - వినోబా నగర్ కూర్చున గాంధీ బొమ్మ ,,ఆంజనేయస్వామి గుడి మీదుగా అంకమ్మ తల్లీ టెంపుల్,డి యస్ నగర్ లాంచేస్టర్ రోడ్ - పొన్నూరు రోడ్, బస్ స్టాండ్ , బిస్మిల్లా హెూటల్ సందు గుంటూరు వారి తోట ,గౌడి మఠం, బోసు బొమ్మ సెంటర్, సానకాయల ఫ్యాక్టరీ సెంటర్, భాస్కర్ డీలక్స్ రోడ్ కొత్తపేట ,నాజ్ సెంటర్ ,రైలు పేట. వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, దాసరి రాజా మాస్టర్, భరత్రెడ్డి,చిట్టా బత్తిని చిట్టిబాబు, బిజెపి జిల్లా అధ్యక్షుడు వరమా నరేంద్ర, డిప్యూటీ మేయర్ షకీలాతో కలిసి పాల్గొన్నారు. రోడ్ షో లో భాగం గా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో జగన్మో హన్ రెడ్డి అధిక ఆస్తులు సంపాదించారని పేదలు పేదలుగానే ఉండిపోయారని విమర్శించారు. నా ఎస్సీలు నా ఎస్టీలు నా బీసీలు నా మైనార్టీలంటూ ప్రతి ఒక్కరిని మోసం చేస్తూ వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను కోతలు కోస్తూ ఆ సొమ్మును తన బినామీలకు మళ్లించుకుంటూ వారికి తీరని అన్యాయం చేస్తూ తన ఖజానాన్ని నింపుకునే పనిలో ఉన్నాడు ఈ జగన్. గతంలో తెలుగుదేశం పార్టీలో ఒక పేద కుటుంబంలో ఆడపిల్ల పెళ్లి చేయడానికి కష్టపడుతూ అప్పుల పాలవుతున్న తల్లితండ్రుల కష్టాన్ని చూసి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అండగా ఉండాలని ఉద్దేశంతో దుల్హన్ పథకం కింద 50,000 ఆర్థిక సాయం అందించి వారికి అండగా నిలిచింది చంద్రబాబు ప్రభుత్వం నేటి వైయస్ జగన్ రెడ్డి ప్రభుత్వంలో 75000 ఇస్తానని కనీసం నాలుగు సంవత్సరాల్లో ఒక రూపాయి కూడా ఇవ్వని నీచుడు ఈ జగన్. గతం లో చంద్రబాబు ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు చంద్రన్న బీమా ద్వారా సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షల రూపాయలు సాయం అందించి పెద్దదిక్కుగా నిలిచింది చంద్రబాబు గారు నేటి ప్రభుత్వంలో వైయస్సార్ బీమా అంటుందో మాయమాటలు చెప్పి ఒక రూపాయి కూడా ఆయా కుటుంబాలకు ఇవ్వని రాక్షస ముఖ్యమంత్రి జగన్. ఇలాంటి రాక్షసుడిని మళ్ళీ ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా లేరన్నారు. జగన్ పాలంలో అప్పుల్లో కూరుకుపోయి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడాలంటే ఎన్నికలలో ప్రతి ఒక్కడు సైకిల్ గుర్తుపై ఓటేసి కూటమి అభ్యర్థులైన తనను పెమ్మసాని చంద్రశేఖర్ ను గెలిపించుకొని రాష్ట్ర భవిష్యత్తుకు తోహదపడాలన్నారు. చంద్రబాబు గారు ప్రజా సంక్షేమాన్ని కోసం ప్రజా మేనిఫెస్టోని రూపొందించారు. ప్రజా మేనిఫెస్టోలు సూపర్ సిక్స్ అంటూ, అవ్వ తాతకు f 4000 పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు ఉపాధి, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇలా ఎన్నో పథకాలతో ప్రజా మేనిఫెస్టో ప్రతి ఒక్కరికి అందేలా రూపొందించారు. రానున్న ఒక నెల రోజుల తర్వాత రానున్నది కూటమి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలన్నారు,

# కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: యరపతినేని





గురజాల, మేజర్‌న్యూస్

నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల అభ్యున్నతి సుగుమం అవుతుందని గురజాల నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి యరపతి నేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం గురజాల మండలంలోని గంగవరం, పులిపాడు గ్రామలలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి శ్రీ యరపతినేని శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటగా గంగవరంలో మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పులిపాడు గ్రామంలో యువత ఏర్పాటు చేసిన స్వాగత గజమాలతో ప్రచారం మొదలు పెట్టారు. పులిపాడులోని ప్రతి వీధిలో అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. యరపతినేని కోసం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా వేచివున్న ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావుని, నరసరావుపేట ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు గారిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రచారంలో "సైకిల్ గుర్తుపై" ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరిని కోరడం జరిగింది. యరపతినేని మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో తోనే రాష్ట్ర అభివృద్ధితోపాటు అన్ని రంగాల అభివృద్ధి చెందుతాయని, వైసిపి పాలనలో రాష్ట్ర 50 ఏళ్ల వెనక్కి వెళ్లిందని, వృత్తి, వ్యాపారాలతో పాటు విద్యార్థులు, నిరుద్యోగులు సైతం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి విజినరీ ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోదీల ఐక్యతతో రాష్ట్రంలో ఎన్నో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ధీమా వ్యక్తం చేశారు. అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చి వైసీపీ నాయకులు అరాచకాలు చేసి అభివృద్ధిని మరిచారని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేస్తున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో 155 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలు తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలవబో తుందని అన్నారు. గురజాల నియోజకవర్గంలో కాసు మహేష్ రెడ్డి ఐదేళ్లలో దోచుకోవడం తప్ప... ప్రజలకు చేసింది ఏమీ లేదని... నిన్న రాత్రి పల్లెగుంత గ్రామంలో గ్రామస్తులు నిలదీస్తే సమాధానం చెప్పలేక నోరు మూసుకొని ప్రజలను విమర్శించడం సిగ్గుచేటని... మహేష్ రెడ్డి అహంకారానికి మే 13న ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రాగానే గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మరింత మంచి చేయబో తున్నామని, గురజాల మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దనమే తమ లక్ష్యం అని, రాబోయే 10 రోజులు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి నన్ను, ఎంపీ అభ్యర్థి లావుశ్రీకృష్ణదేవరాయలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలు ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, తెలుగు దేశం పార్టీ గురజాల మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, జడ్పిటిసి జంగా కోటయ్య, అడపా శ్రీనివాసరావు, ఉప్పిడి నరసింహారావు, బడిదేల శ్రీనివాసరావు, పేరుపొగు మరియబాబు, చలవాది నారాయణ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**టీడీపిలో చేరిక.....** గురజాల పట్టణానికి చెందిన ఎస్సి నాయకులు 15 కుటుంబాలు యరపతినేని సమక్షంలో శనివారం సాయంత్రం పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



- ఓటుతో వైసిపిని తరిమేయాలి
- పులిపాడులో యరపతినేని అపూర్వ స్పందన
- జగన్ రెడ్డి పాలనకు వీడ్కోలు పలకండి
- యరపతినేనికి బ్రహ్మ రథం పడుతున్న పల్లెలు
- కాసు అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు

# ప్రజల దీవెనలతో జగన్ అన్న మరోసారి సీఎం





పెదకూరపాడు, మేజర్‌న్యూస్

దేవుని దయ ప్రజలందరి చల్లని దీవెనలతో జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యే శంకర్రావు రెండోసారి వైసీపీ జెండా ఎగరవేయాలని ఆయన అన్నారు పెదకూరపాడు మండలంలోని గారపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షో ప్రచార కార్యక్రమంలో నంబూరు శంకర్రావు పాల్గొన్నారు వీరికి పెదకూరపాడు జడ్పిటిసి కంకణాల స్వర్ణకుమారి శివాజీ ఘన స్వాగతం పలికి బాణాసంచి కాల్పుల మధ్య అపూర్వ స్వాగతం పలికారు అనంతరం వారు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని ప్రజలకు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు వివరించారు చేసిన అభివృద్ధి సంక్షేమంతో కూడిన కరపత్రాలు అందజేశారు మంచి చేసిన జగనన్న ఎమ్మెల్యే శంకర్రావు కె మా ఓటు అంటూ మహిళలు ఆనంద వ్యక్తం చేస్తూ వారికి తెలియజేశారు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం వాలంటరీ వ్యవస్థ కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండి జగనన్న ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆయన అన్నారు గారపాడు లో ఏ అభివృద్ధి చేయాలన్నా గాని అడ్డుకుంటూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు గ్రామంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనుకున్నాను సచివాలయ నిర్మాణాన్ని ఆర్పికేని అభివృద్ధి చేయకుండా మీ గ్రామస్తులే అడ్డు చెప్తున్నారు ఇటువంటి పరిస్థితుల్లో నేను ఎంత చేయాలనుకున్నా గానీ మీ సహకారం ఉంటే మీ గ్రామాన్ని మండలంలో ప్రథమ స్థానం అభివృద్ధిలో చూపిస్తానని ఆయన అన్నారు.

- ఎన్నికల్లో శంకర్రావు ఆశీర్వదించండి సేవ చేసి రుణం తీర్చుకుంటాను
- మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వచ్చి అభ్యర్థిస్తున్నాను
- ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన పెదకోపడు జడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ

# టీడీపీ పార్టీ ని వీడి వైసీపీ లోకి చేరిక

వినుకొండ,మేజర్‌న్యూస్

నియోజకవర్గంలోని వినుకొండ రూరల్ మండలం పెద్దకంచర్ల గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ కి చెందిన 20 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరగా వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ, పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్న అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ 5 సంవత్సరాలలో అందించిన సంక్షేమ%శీ%,చేసిన అభివృద్ధి మరియు వినుకొండ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి చూసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని చెప్పారు. నేటి నుంచి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులుగా మీకు పార్టీ లో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని వారు తెలిపారు. అయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.



## తెలుగుదేశం పార్టీ ని వీడి వైసీపీ లోకి చేరికలు



శవల్యాపురం, మేజర్‌న్యూస్

మండలంలోని శానంపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ కి చెందిన 15 కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుసమక్షం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరటం జరిగింది. వారికి బ్రాహ్మ నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా బొల్లా మాట్లాడుతూ,పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్న అన్నారు.మన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఈ 5 సంవత్సరాలలో అందించిన సంక్షేమం,చేసిన అభివృద్ధి మరియు వినుకొండ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి చూసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగు తున్నాయని చెప్పారు. నేటి నుంచి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులుగా మీకు పార్టీ లో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని వారు తెలి పారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 6న మాచర్లలో జరిగే సీఎం జగన్ మోహన్ రెడ్డి సభను జయప్రదం చేయండి



కారంపూడి, మేజర్‌న్యూస్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 6వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాచర్ల విచ్చేస్తున్నారని యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం కారంపూడిలో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరవ తేదీ ఉదయం 11 గంటలకు మాచర్ల లోని రింగ్ రోడ్డు సెంటర్ లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బహిరంగసభ జరుగుతుందని నియోజకవర్గంలోని కార్యకర్తలు, వైసీపీ నాయకులు, జగన్ మోహన్ రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ అయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, వైసీపీ నాయకులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, మేకల. శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షఫీ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అక్బర్ జానీ భాషా, కారంపూడి మండల వైసీపీ ఎన్నికల ఇంచార్జి దోర్నాల. సాంబిరెడ్డి, మిరియాల ఎంపీటీసీ కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, జక్కిరెడ్డి. నాగిరెడ్డి, అల్లు. వెంకటేశ్వరరెడ్డి, చల్లా. ప్రసాద్, కోమెర. పిచ్చయ్య, కిల్లా. కాశీ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అభివృద్ధి కి సహాకరించండి



వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలోని శావల్యాపురం మండలంలోని చిన్న కంచర్ల, పిచ్చికిలాపాలెం గ్రామం లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ,ప్రజలను ఉద్దేశించి పూర్తిస్థాయిలోసంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మరల వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు.వారితో పాటు మండల,గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కారంపూడిలో పిన్నెల్లి రామకృష్ణరెడ్డికి మద్దత్తుగా

# మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల ప్రచారం

కారంపూడి, మేజర్‌న్యూస్



మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డిని గెలిపించాలని కోరుతూ కారంపూడిలో మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి. నరసింహారావు శనివారం కారంపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాచర్లకు చెందిన కొందరు ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి పోలూరి. నరసింహారావు ఎన్నికల ప్రచారన్ని నిర్వహిస్తూ మాచర్లను అభివృద్ధి పథంలో నడిపించిన పిన్నెల్లి. రామకృష్ణరెడ్డిని ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. అలాగే నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ సామజికవర్గానికి చెందిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవకాశం కల్పించారాని పార్లమెంట్ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ కు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారం అంకాళమ్మ గుడి వద్ద నుండి ప్రధాన విధి గుండా ఆర్యవైశ్య బజారు వరకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్తమసు. పాండు, చెల్లించర్ల. సత్యన్నారాయణ, కాపలవాయి. బాపనయ్య, పోలా. శ్రీనివాసరావు, కొత్తమసు. మోహన్, మారం. వెంకటేశ్వరరావు, కొత్తమసు బ్రహ్మారావు ఎంపీపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, స్థానిక నాయకులు చితిరాల. కోటేశ్వరరావు, గుండా. శ్రీనివాసరావు, కారాలపాటి. సుబ్బారావు, మిత్తింటి. సాంబశివరావు, యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, అతుకూరి. గోపి, సురే. సుబ్రహ్మణ్యం, చల్లా. ప్రసాద్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటును అమ్ముకోవద్దంటూ పోస్టర్ల ఆవిష్కరణ




వినుకొండ, మేజర్‌న్యూస్

నోటుకు ఓటు అమ్ముకొని మరో ఐదేళ్ల పాటు రాజకీయనాయకులకి బానిసలు అవ్వొద్దని వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె యస్ యం వి నాయుడు శనివారం ప్రకటన ద్వారా తెలి యజేసారు.పట్టణంలో ఓటును అమ్ముకోవద్దం టూ జైభారత్ ఉద్యమ సంస్థ కరపత్రాలు పంపిణీ చేసి పోస్టర్లుఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పోటీ చేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత,నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని విచారించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.బార్ అసోసియేషన్ కార్యదర్శి పఠాన్ గౌస్ ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధన ప్రలోభాన్ని,ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఓటర్ల బాధ్యతను గుర్తెరిగి ఓటు వేయాలని కోరారు. సీనియర్ న్యాయవాది పి జే లుకా మాట్లాడుతూ జైభారత్ ఉద్యమం ఆధ్వర్యంలో జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతంగా చేపడు తున్న మని తెలిపారు. ధన ప్రవాహం వెల్లువలా ప్రవహిస్తున్న ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ ద్వారా నిరుపేద వర్గాలు చట్టసభల్లోకి అడుగుపెట్ట గలమని కనీసం కలలోనైనా ఊహించే పరిస్థితి లేదని అన్నారు.నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని,అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు.నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడు తున్నామంటే– భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవు తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై హో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం. ఏ.సాలార్ తదితరలు పాల్గొన్నారు.

# బొల్లా కుటుంబసభ్యుల ఇంటింటి ప్రచారం






వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలోని వినుకొండ రూరల్ మండలం మైన ఏనుగుపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రాహ్మనాయుడు కుమార్తె, కోడలు స్వప్న, మాణికుమారి లు గ్రామంలో ప్రచారం నిర్వహించారు.వారు గ్రామం లోని ప్రతి గడపకు వెళుతూ,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా,వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అభివృద్ధిని,ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమాన్ని వివరిస్తూ,రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న బ్రహ్మనాయుడు గారిని గెలిపించాలని,మే13 తేదిన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అభివృద్ధికి సహారించాలని కోరుతూ,ఎన్నికల ప్రచారంను నిర్వహించారు.వారితో పాటు మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న గౌతమ్ రెడ్డి

రెంటచింతల, మేజర్‌న్యూస్



మండల కేంద్రమైన సత్రశాలలోని పరాశక్తి ఫ్యాక్టరీ కోటర్స్,ఏ.పి జెన్కో కోటర్స్ లో ఇంటింటికి తెలుగుదేశం ప్రచారంలో పాల్గొన్న యువనాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి. సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గంలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు,వై.కా.పా ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, సచివాలయం ఉద్యోగుల ద్వారా పింఛన్ ఇంటింటికి పంపిణీ చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ కోరగా,వారు ఎకౌంట్లో జమ చేసి అవ్వ తాతలను చాలా ఇబ్బంది గురిచేస్తున్నారు, వాళ్లను తప్పుదోవ పట్టిస్తూ చంద్రబాబు వల్లే మీరు ఇబ్బంది పడుతున్నారని చెబుతున్నారు, అవ్వ తాతలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు జగన్ ప్రజలను పీడిస్తున్న వైఎస్ఆర్సిపి పార్టీని అధికారంలోంచి దించి తెలుగుదేశం పార్టీ జెండా మాచర్ల నియోజకవర్గం లో ఎగరేయాలి అన్నారు.మాచర్ల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయల్ని ,ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయు డుని అధిక మెజార్టీతో గెలిపించాలని గౌతమ్ రెడ్డి కోరారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చపారపు అభిరెడ్డి , మున్నా ప్రభు రాజు, లింగయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం గెలుపు దళిత ఆదివాసీల గెలుపు



వినుకొండ, మేజర్‌న్యూస్

వినుకొండ కూటమి అభ్యర్థికి మద్దతుగా జనం పార్టీ అధ్యక్షులు ఆనంద్ కుమార్ శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ మాత్తాడుతూ తెలుగుదేశం,జనసేన,ఎన్ డి ఏ కూటమి గెలుపు కోసం జనం పార్టీ రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు వినుకొండలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ రద్దు చేసి సబ్సిడీ రుణాలను నిర్వీర్యం చేసి వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళిత ఆదివాసుల ఎస్సీ ఎస్టీ 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన అతిపెద్ద దళిత ద్రోహి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని విమర్శిం చారు. కూటమి పార్టీల గెలుపు కోసం జనం పార్టీ తరఫున తన సంపూర్ణ మద్దతును ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు గెలుపు కోసం ప్రచార కార్యక్రమం చేస్తూ,దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును నెత్తిన మోస్తూ దళితుల ఆత్మ గౌరవాన్ని కించపరిచిన జగన్మోహన్ రెడ్డిని ఓడించటమే మాజనం పార్టీ మాద్యేయం అని అన్నారు. ఆంజనేయులు,కృష్ణదేవరాయాలుల గెలుపే దళితుల, ఆదివాసీల అభివృద్ధికి మలుపుని ఆనందకుమార్ అన్నారు. ఈకార్యక్రమం లో పిల్లి రాంబాబు,బండి అమర్, రత్నం, రాజులు పాల్గొన్నారు.

# 108 సిబ్బంది నిర్లక్ష్యం.. ప్రసవ నొప్పులతో అల్లాడిన నిండు గర్భిణీ

మాచర్ల, మేజర్‌న్యూస్

108 సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ రెండు గంటలు ప్రసవనొప్పులు భరించలేక అల్లాడి పోయింది. పూర్తి వివరాల్లోకి వెళితే రెంటచింతల మండలం తుమ్రుకోట గ్రామానికి చెందిన మేకల వెంకయ్య ఉపేంద్ర దంపతుల కుమార్తె వెంకటరమణ నిండు నెలల గర్భిణీ. తల్లిదండ్రులు కుమార్తెను ప్రసవం కోసం శుక్రవారం సాయంత్రం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యులు గర్భిణిని పరిశీలించి 108 అంబులెన్స్ ద్వారా నరసరావుపేటకు వెళ్ళేందుకు రిఫర్ రాసి హాస్పిటల్ సిబ్బంది సుమారు రాత్రి 8:30 గంటల సమయంలో 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అయితే అంబులెన్స్ ను తెచ్చి గర్భిణీని ఎక్కించుకోకుండామార్చురీ రూం వైపు పెట్టడంతో అంబులెన్స్ రాలేదు అనుకుని పేషెంట్ తాలూకు వాళ్ళు ఫోన్ చేస్తున్నప్పటికీ స్పందించకుండా నిర్లక్ష్యం చేశారు. చివరిగా మరల పేషెంట్ తాలూకు వాళ్లు ఫోన్ చేస్తే ఈఎంటి శ్రీదేవి,ఫైలెట్(డ్రైవర్ వేణు హాస్పిటల్ కాంపౌండ్ లోనే ఓపి విభాగం వద్ద కూర్చుని నేను ఇక్కడే ఉన్నాను మీరు నాకు కనిపించలేదు అంటూ పేషంట్ పేరెంట్స్ మీద దురుసుగా ప్రవ ప్రవర్తించి బుకాయిం



ది. మొత్తంమీద శుక్రవారం రాత్రి సుమారు 10 సమయంలో అంబులెన్స్ లో ఎక్కించుకొని నరసరావుపేట తీసుకెళ్లారు అప్పటికి రెండు గంటల సమయం గడిచింది. అసలే పురిటి నొప్పులు ఆపై అంబులెన్స్ లేటవడంతో గర్భిణీ ప్రసవ నొప్పులతో పడిన బాధ వర్ణనాతీతం. సంబందిత అదికారులు జరిగన ఘటనపై చర్యలు తీసుకోవాలని బాదితులు కోరుతున్నారు.

## వడదెబ్బకు వృద్ధుడు మృతి

మాచర్ల, మేజర్‌న్యూస్

తీవ్రమైన ఎండల వలన వడదెబ్బ తగిలి వృద్ధుడు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మండల కేంద్రమైన దుర్గి కి చెందిన కొత్త పూర్ణచంద్రరావు (62 ) దుర్గి పోలీస్ స్టేషన్ సమీపం లోని అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. రెండు రోజుల క్రితం ఇంటి వద్ద నుండి బస్టాండ్ సెంటర్కు నడిచి వెళ్లిన అనంతరం



తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ అనారోగ్యానికి గురయ్యాడు అక్కడ ప్రధమ చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి . 8:30 గంటల సమయంలో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తిరిగి దుర్గి కి తీసుకెళ్లారు. పూర్ణచంద్రరావుకు ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. భార్య 10 సంవత్సరాల క్రితం మృతి చెందినట్లు తెలిసింది.

**పోటీపరీక్షల ప్రత్యేకం**

### విజేతల క్లబ్‌లో ఉండాలంటే....

# కొంత మార్గదర్శనం ... మరికొంత కాన్సెప్ట్..!

**పోటీ పరీక్షలు రాస్తే కొందరికే ఉద్యోగాలు వస్తాయి, ఎందుకు? అని మనం ప్రశ్నిద్దాం! జవాబు, ఉద్యోగాల సంఖ్య తక్కువ, పరిమితం కాబట్టి. మరి ఈ వ్యాఖ్యానం నిజమేనా? నేనంటోంది ఆ ఉద్యోగాలు పొందిన వారిలో మనమూ ఎందుకు లేము? ఉద్యోగాల సంఖ్య ఎక్కువా లేదా తక్కువ కాదు. విజేతల క్లబ్‌లో మనం ఎందుకు చేరడం లేదు? ఒకసారి ప్రశ్నించుకుందాం.**

మొన్నటికి మొన్న గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో యాభై, అరవై మార్కులు సాధించి నెగిటివ్ మార్కుల మేనేజ్ మెంట్ లేక 20కి పడిపోయినవారు లక్షల్లో ఉన్నారు. ఎందుకిలా జరిగింది? ఈ విషయాన్ని మీరందరూ కొంచెం గట్టిగానే ఆలోచించాలి. ఆలోచన తర్వాత ఒక నిర్ణయానికి రావాలి. అనంతరం మళ్ళీ ఆ తప్పు చేయవద్దు.

పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యేవారికి ఓర్పు, సహనం, ఆలోచన, విశ్లేషణ ఉండాలి. దుందుడుకు స్వభావం నప్పదు. రేపటిరోజున జాబ్‌లో వందల వేల మందితో మమేకం అయి జాబ్ చేయాలి. "అమ్మయ్య, నాకు జాబ్ వచ్చింది, ఇక చాలులే, నా వరకు నాకు ఓకే, బాగానే ఉంది." అని అనుకోవడానికి లేదు. ప్రభుత్వం తరుపున లక్షల మందికి జవాబుదారీ కావాలి. విసుక్కోకూడదు. తూలనాడకూడదు. జవాబుదారీగా ప్రభుత్వానికి కూడా ఉండాలి.

ఈ పరంపరలో ముందుగా మెయిన్స్‌లో భాగంగా సబ్జెక్టుల ప్రిపరేషన్ ఎలా ఉండాలి? అన్న అంశంలో భాగంగా 'ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి' గురించి ఒక మంచి కాన్సెప్ట్ చెప్పుకుందాం! ఈ వారం మన కాన్సెప్ట్ 'శాతవాహనులు-బ్రాహ్మణులు' అన్నది. గత పోటీ పరీక్షల్లో శాతవాహనులు ఏ కులస్తులు అని అడిగారు. కనుక మొదటిగా కులాలు పుట్టింది, పుట్టించింది శాతవాహనులే కావడం విశేషం. ఇక్కడ కులం వేరు, వర్ణం వేరు. మనువు సృష్టించిన వర్ణవ్యవస్థలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అని నాలుగు వర్ణాలుఉన్నాయి. ఇందులో శాతవాహనులు బ్రాహ్మణులు అని చెప్పబడింది. దీనికనుగుణంగానే శాతవాహన రాజులు పురాణాలు రాయించి, తమ స్థాయిని సమర్థించు కున్నారు. కనుకనే మత్స్యపురాణం శాతవాహన రాజులని 30 మందిగా పేర్కొంది.

ఇక్కడ మనకి మరో సమస్య వస్తుంది. శాతవాహ నులు బ్రాహ్మణులు కదా? మరి క్షత్రియులలాగ పరిపా లన చేసారేమిటి? అలానే ఆంధ్రా, తెలంగాణా, మహా రాష్ట్ర, కర్ణాటకలను క్షత్రియులు కాక బ్రాహ్మణులయిన శాతవాహనులు పాలించడం ఏమిటి? బ్రాహ్మణులు క్షత్రియులకి రాజగురువులుగా, మంత్రులుగా, ఆంత రంగిక సలహా దారులుగా ఉండాలి గాని ఆంధ్రాని 450 సంవత్సరాలు పాలించడం ఏమిటి? అంటే, ఆంధ్రాలో ఆ సమయానికి క్షత్రియ వ్యవస్థ వర్ణ వ్యవస్థ ప్రభావం అంతగా లేదు. పాలించుకోవడానికి కావలసి నన్ని సహజ వనరులున్నాయి. కనుక బ్రాహ్మణులైన శాతవాహనులు పరిపాలనా బాధ్యతను చేపట్టి విజయవంతంగా



పాలించారు.

అలానే ఇనుము వాడకం వల్ల అనేక ప్రదేశాలు పంట పొలాలుగా మార్చబడినాయి. హాలికలు అనే వారి నాగళ్ళ వ్యవసాయ క్షేత్రాలను సీత క్షేత్రాలుగా (పచ్చని పంటల పొలాలు) మార్చేసాయి. దీనిద్వారా వ్యవసాయం చేసిన శూద్ర వర్ణాల వారి ఆర్థికత పెరిగింది. కనుక పైనున్న పాలకులను ప్రశ్నించడం ప్రారంభించారు. కనుక వీరి వద్ద కల ఆర్థిక మిగులును పన్నుల రూపేణా లాగాలని రకరకాల పన్నులు ప్రవేశపెట్టారు. ఇలా శాతవాహన కాలానికి భాగ, బలి, హిరణ్య, తుల్యమేయ, కారుకర గా పన్నుల వ్యవస్థ పరిణమించింది.

ఇక శాతవాహనులు బ్రాహ్మణులు కనుక వారి పాలనలో ప్రధానవిధి వర్ణాశ్రమ ధర్మ రక్షణ మరియు వైదిక మత పునరుద్ధరణ. దుష్టులను శిక్షించాలన్నది నిజమే, అది జరిగింది. కానీ వీరి ప్రథమ ప్రాధాన్యం మాత్రం వర్ణ సంకరం కాకుండా కాపాడుకోవడం. కనుకనే గౌతమీపుత్ర శాతకర్ణికి 'ఏకబ్రాహ్మణ' అనే బిరుదు ఉంది. తమ వర్ణాన్ని కాపాడుకోవటానికే గౌతమీపుత్ర శాతకర్ణి శకులతో 18సంవత్సరాలు యుద్ధం చేసి నహపాణుని ఓడించడం జరిగింది. అంతేకాదు, క్షత్రియ దర్పమాన మర్దన బిరుదు పొందడం జరిగింది. అంటే తాను బ్రాహ్మణుడు కనుక క్షత్రియులైన శకుల దర్పాన్ని, మదాన్ని అణిచినవాడని అర్థం.

శాతవాహన రాజులు యజ్ఞాలు చేయడం కూడా వారి బ్రాహ్మణత్వానికి నిదర్శనం. రెండో శాతకర్ణి చేసిన యజ్ఞాలు మరియు ఒక రాజు యజ్ఞశ్రీ శాతకర్ణి అయితే యజ్ఞాలు చేసి చేసి యజ్ఞశ్రీ బిరుదు పొందడం కూడా శాతవాహనుల బ్రాహ్మణాభిమానానికి నిదర్శనం. మనకి పోటీ పరీక్షల్లో శాతవాహనులు ఏ మతస్థులు? అని అడిగితే వైదికం అని ఆన్సర్ చేయాలి. వైదిక మతస్థుల లక్షణాలు అడిగినపుడు యజ్ఞాలు చేయడం, పురాణాలు రాయించడం, వర్ణాశ్రమ ధర్మాలు కాపాడడం, వైదికధర్మ ప్రతిష్ఠాపన అని బిరుదులు పొందడం, తిథివార నక్షత్రాదులను బట్టి పాలించడం ఇవన్నీయూ వైదికం లక్షణాలే.

శాతవాహనులు బ్రాహ్మణులు మరియు వైదిక మతస్థులు. కానీ పరమత అసహనపరులు కాదు. నాటి కాలంనాటి జైనం, బౌద్ధాలకి సముచిత ఆదరణ కల్పించారు. మీకో విషయం తెలుసా? శాతవాహనులు తొలుత జైన మతస్థులు. ఇంకో విషయం తెలుసా? శాత వాహనరాణులు బౌద్ధ మతాన్ని పాటించారు. ఇంకా వివిధ వృత్తి సంఘాల వారు వ్యవసాయదారులు, చేతి వృత్తుల వారు కూడా బౌద్ధ మతాన్ని అవలంబించారు. పరమత సహనం శాతవాహనుల ప్రథమ లక్షణం. శాత వాహన రాజులు సైతం బ్రాహ్మణులైనా, వైదిక మతస్థు లయినా, రెండో శాతకర్ణి సాంచి బౌద్ధ స్థూపానికి దక్షిణ తోరణం నిర్మించాడు. అలానే గౌతమీపుత్ర శాతకర్ణి కుమారుడు వాశిష్టపుత్ర ద్వితీయ పులోమావి అమరావతి బౌద్ధ స్థూపానికి నగిషీలు చెక్కించి అలంకరణలు పేర్చి పునరుద్ధరణ చేసాడు. ఇక యజ్ఞశ్రీ శాతకర్ణి పక్కా యజ్ఞాలు చేసి వైదిక మతాభిమానిగా మనకు కనిపించి నప్పటికినీ తాను మహాయాన బౌద్ధ ఆచార్య నాగార్జును డికి నాగార్జున కొండ వద్ద పారావత విహారాన్ని నిర్మిం చాడు. ఇక్కడున్న నాగార్జునుడు అనేక బౌద్ధ గ్రంథాలను సంస్కృతంలో రాసాడు. ఇండియన్ ఐన్‌స్టీన్ బిరుదు పొందాడు. దక్షిణాదిన రాయబడిన మొదటి రాజనీతి గ్రంథం సుహృల్లేఖను కూడా నాగార్జునుడే రాసాడు.

ఇంతవరకు మనం చెప్పుకున్నదాని సారాంశం ఏమంటే శాతవాహనులు బ్రాహ్మణులు. కనుక వారి పాలనలో మనకు లభించే బ్రాహ్మణ ప్రభావిత అంశాలు ఏవో గమనించాలి. అంతేకాదు, శాతవాహనులు బ్రాహ్మణులు అని చెప్పడానికి సమర్థించే అంశాలేవి? అని అడిగినపుడు పైన మనం చర్చించిన ప్రతి అంశం కూడా మీకు ఉపయోగపడేవే.

దీనిని గమనించాలి. ఇలా ప్రతి టాపిక్‌కి కాన్సెప్ట్ చదివితే ఇప్పటి ప్రశ్నా పత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చును.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేస్తాం



మాచర్ల మేజర్ న్యూస్ః ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారి సంక్షేమం వారి అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలోని బ్రహ్మారెడ్డి నివాసంలో కొత్త పుల్లారెడ్డి గూడెంకు చెందిన సుమారు 150 కుటుంబాల వారు హనుమాపురం తండా గంగలకుంట నుండి 30 కుటుంబాల వారు మాచర్ల మండలం బయన్నపాడు నుంచి 4 కుటుంబాల వారు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ బ్రహ్మారెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారి ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాల వారీగా వర్గీకరణ చేపడతామన్నారు. బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేసి బీసీలకు రక్షణ కవచంగా నిలబడతామన్నారు.ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు. సామాజిక పెన్షన్ 4000 కు పెంచి ఇంటి వద్దనే అందిస్తామన్నారు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్ సర్వీస్ సౌకర్యం కల్పిస్తామన్నారు రైతులకు సంవత్సరానికి పెట్టుబడి సాయం కింద 20 వేలు అందిస్తామన్నారు. పార్టీలో చేరిన చేరిన వారిలో వెంకటేశ్వర నాయక్ లచ్చు నాయక్ హనుమంతు నాయక్ కంచర్ల శీను బాబు కంచర్ల నాగ వీరయ్య మాధవ్ నాయక్ బాణావత్ వెంకీ నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలిః ఆర్ఓ శ్యామ్ ప్రసాద్



మాచర్ల మేజర్న్యూస్ః సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా ప్రతి పౌరుడు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మాచర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్యాం ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో బాగంగా ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు, అధికారులు, గవర్నమెంట్,నాన్ గవర్నమెంట్ ఓటర్లు,వీడియో గ్రాఫర్లు డ్రైవర్లు క్లీనర్లు ఫామ్ 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ 5,6,7 తేదీలలో రైల్వే గేట్ పక్కన ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు.5న పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు,ఇతర అధికారులు 6న డ్రైవర్లు క్లీనర్లు వీడియో గ్రాఫర్లు, చేసే 33 శాఖలకు చెందినవారు, అత్యవసర విభాగాల్లో చేసేవారు, 7తేదీన పోలీస్ డిపార్ట్మెంట్ వారు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలన్నారు.

# వైసీపీ నుండి 20 కుటుంబాలు టిడిపిలో చేరిక



వినుకొండ మేజర్న్యూస్: మండలంలోని ఏనుగు పాలెం గ్రామంలో వైసిపికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు ఏనుగుపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మండల పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దావులూరి వెంకయ్య బాబు, లక్ష్మి, మల్లాది శ్రీనివాసరావు, పుల్లారావు, దావులూరి సురేష్, బాబురావు,గుంటూరు రమేష్, రామారావు,పథకమూరి శివ శ్రీను,దావులూరి కళ్యాణ్ చౌదరి,మహేశ్వరి,చిన్నరామయ్య తోపాటు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరగా జీవి



ఆంజనేయులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లి ప్రజలకు వివరించి టిడిపి అధికారంలోకి రాగానే పథకాలను అమలు అవుతాయని వివరించాలని తెలిపారు.టిడిపి మేనిఫెస్టో పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడు సీఎం కావాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బొల్లాపల్లి మండలంలో 35 కుటుంబాలు టిడిపిలో చేరిక



బొల్లాపల్లి మేజర్ న్యూస్:-మండలంలోని గుమ్మడంపాడు,మూగచింతల పాలెం గ్రామాల నుండి 35 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి- జనసేన- బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు శనివారం సాయంత్రం బొల్లాపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గుమనంపాడు గ్రామం నుండి వాసు దేవా రెడ్డి ఆధ్వర్యంలో అయ్యరపాలెం సైదా,ముక్కు కృష్ణారెడ్డి, ఏసుబాబు, కుమార్ నాయక్,బాబు నాయక్,శివా నాయక్,సురేష్ నాయక్, వెంకటేశ్వర్లు,ఏసుదాసు లతోపాటు 30 కుటుంబాలు, మూగ చింతలపాలెం గ్రామం కెనాల్ ఎస్సీ కాలనీ నుండి రెడ్డివైన యేసు,గుంజరి నాసరయ్య,రెడ్డిబోయిన రత్తయ్య,కడియం చిన్న సాగర్,రెడ్డిబోయిన రేబాబులు వైసిపి నుండి టిడిపిలో చేరగా జీవి ఆంజనేయులు పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యవస్థను వైసిపి ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు.టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్, మ్యానిఫెస్టో పథకాలతో రాష్ట్రంలోని పేదలందరికీ మేలు జరుగుతుందన్నారు.ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం వస్తేనే యువతకు ఉపాధి, పేదవాడికి సంక్షేమం సాధ్యమని అన్నారు.పార్టీ అభ్యున్నతికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు.ఈనెల 13వ తారీకు జరిగే ఎన్నికల్లో ఎన్నికల్లో ప్రజలందరూ సైకిలు గుర్తుపై నన్ను,కృష్ణదేవరాయల్ని ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో టిడిపి, జనసేన,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## గ్రామాలలో పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి జోరుగా ఎన్నికల ప్రచారం

రెంటచింతల మండలంలోని రెండు గ్రామాలలో శనివారం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. మల్లవరం,మంచికల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచార చేసుకుంటూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిన్నెల్లి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో 17 వందల 96 కోట్లతో సంక్షేమ పథకాలు,14 వందల 95 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన సొంత నిధులతో చర్చిలకు, మస్జీద్లకు,దేవాలయాలకు సుమారు 4 కోట్లతో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసిన ఏకైక నేత జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనని అన్నారు. నియోజకవర్గంలో రెండు హైవే రోడ్లు ఇన్నర్ రింగ్ రోడ్ 600 కోట్లు పంచాయతీరాజ్, ఎన్ ఆర్ జి ఎస్ నాడు నేడు, సచివాల యాలు విద్యుత్ సబ్ స్టేషన్లు సిసి రోడ్లు బుగ్గ వాగు ఇరిగేషన్ కమ్యూనిటీ హాల్స్ ఇలా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో జరిగాయని ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలను గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వీరి వెంట ఎంపీపీ సంపూర్ణమ్మ, నర్సిరెడ్డి, బుడసైదా, ఉమా, భాస్కరరెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



**Format C-1**
**(For candidate to publish in news papers, TV)**
Declaration about criminal cases:
Name and Address of the Candidate: Ustala Kasaiah
Name of The Party : Independent
(Independent candidates should write independent here)
Name of the election : MLA (member of legislative Assembly)
Name of the Constituency : 99-Vinukonda Assembly Constituency
I, Ustala Kasaiah a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| S.N | Pending criminal cases | | | | |
|---|---|---|---|---|---|
| | Name of the court | Case no: and sections (s) of S Status of case Acts concerned and brief description of offences | | Name of Court & date of orders | Description of offences punishment imposed |
| 1 | Addl. District and sessions Judge: Gurajala | Sc No:411/2014 revision pending in Hon'ble High Court | Sec 489 (a)(b)(c) of IPc regarding of counter feit coins or bank notes and currency notes and sells, or buys or receives and possession forged notes | Addl. District and sessessions Judge: Gurajala 15-03-2018 | Five years imprisonment and fine 1000/- |
| 2 | Rampachodavaram court | Cr.No.22/2023 | Sec 420 and | Nil | Nil |
| 3 | Gurajala Hon'ble court | Cr.No.58/2023 | Sec 489(a) (b) (c) | Nil | nil |

Note (i) details should be given separately for each in separately rows
(ii) The matter in news paper should be in font size of at least 12

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్





పెదకూరపాడు, మేజర్‌న్యూస్:
ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలోని బెల్లంకొండ అచ్చంపేట కోసూరు మండలాల్లోని తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు మహిళలు హారతులు పట్టారు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు తీన్మార్ వాయిద్యాలు బాణాసంచా కాలుకుల మధ్య భాష్యం ప్రవీణ్ ప్రచారం ముమ్మరంగా సాగింది ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని టిడిపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక రోడ్స్ రోజులకి ఆటంకం కలిగించాలని వైసీపీ నాయకులు కుట్రలు కొనుతున్నారని టిడిపి పాలనకు ప్రస్తుతం వైసీపీ పాలనకు మధ్య తేడాను వివరిస్తూ సంక్షేమం అంటూ ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి తెలియకుండా మరో చేత్తో వంద రూపాయలు



లాగేసుకుంటున్న ప్రభుత్వ విధానాలను కళ్ళకు కట్టినట్టు వివరించారు ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వంలో దోపిడీకి గురికాని వర్గం లేదని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఇలా ప్రతి వర్గం మోసం చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు జగన్మోహన్ రెడ్డి మద్యపానం నిషేధమన్నారు పెద్ద ఎత్తుగా మద్యం రాష్ట్రంలో ఏరులై పోరుతుందన్నారు ఇసుక దోపిడి భూ దోపిడి చేస్తూ ప్రతిపక్ష నాయకుల పై కక్షపూరితంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు మూడు రాజధాని పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రమును గట్ట ఎక్కాలంటే చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ఈ రాష్ట్ర ప్రజలకు ఉందన్నారు భవిష్యత్ తరాల కోసం విజన్ ఉన్న నాయకుడు రాష్ట్రాన్ని కి కావాలన్నారు సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రచారంలో దూసుకెళ్తున్న శివకుమార్

శనివారం 8,9,10,11 వార్డులలో ప్రచారం
అడుగడుగునా నీరాజనాలు పలికిన వార్డు ప్రజలు
శివకుమార్‌ని ఎమ్మెల్యేగా గెలిపిస్తామంటున్న తెనాలి ప్రజలు




తెనాలి,మేజర్‌న్యూస్:పట్టణంలోని 8,9,10,11 వార్డులలో శనివారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ప్రచారం కొనసాగించారు. వార్డులలో ప్రజలు అడుగడునా నీరాజనాలు పలికారు.మరలా మీరే ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షించారు.శివాజీ చౌక్ నుండి మొదలైన ప్రచారం తొలుత మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక రమేష్ ఆధ్వర్యంలో శివకుమార్ ని గజమాలతో ఆహ్వానం పలకి బాణాసంచా కాల్చారు.అనంతరం అక్కడి నుంచి రోడ్ షో కొనసాగింది.ఈ సందర్భంగా అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ప్రజలకు జరగని మేనిఫెస్టో పెట్టి మోసం చేస్తున్నారన్నారు.14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ప్రజలకు ఏమి చేశారో సమాధానం చెప్పాలన్నారు. జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన పథకాలు, సంస్కరణలను దేశం చూసి గర్వపడుతుంద న్నారు. జరగని పనులు,చేయని పథకాలను మేనిఫెస్టోలో పెట్టి ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలను నమ్మో పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు లేరన్నారు.మనోహర్ తెనాలి ప్రజలకు దూరమై 10 ఏళ్ళు అవుతుందని నేడు తెనాలి వచ్చి నాకు ఓటేయందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఎక్కడో విదేశాల్లో ఉండే పెమ్మాసానిని తీసుకువచ్చి ఎంపీగా పోటీ పెట్టడంపై స్థానికులపై నమ్మకం లేదా అనే విషయం చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు.ఓడిపోతే తిరిగి విదేశాలకు వెళ్లే వారిని ప్రజలు నమొద్దన్నారు.నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను,అవసరాలను పరిష్కరించే వారికే ప్రజలు ఓటేయాలని అన్నాబత్తుని శివకుమార్ అభ్యర్థించారు.

**శివకుమార్ నే ఎమ్మెల్యేగా గెలిపిస్తాం**

వార్డులలో ప్రచారం సాగిన శివకుమార్ కు మహిళలు హారతులు ఇచ్చి ఆహ్వానించారు.శివకుమార్ నే ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ఆయనకు వార్డు ప్రజలు హామీ ఇచ్చారు.స్థానికంగా అందుబాటులో ఉండే శివకుమార్ కే అవకాశం కల్పిస్తామని తెలిపారు.కరోనా సమయంలో తెనాలి ప్రజలు ఏమైయ్యారో ఉన్నారో లేరో చూడని నాయకులను గెలిపించమని గంటాపథంగా చెప్పారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అందకారమవుతుందని శివకుమార్ కు తెలిపారు.అబద్దాలు చెప్పి చంద్రబాబు అధికారంలోకి వస్తాడనుకోవడం అసంభవమని చంద్రబాబును నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని తేల్చి చెప్పారు.

**గృహసారథులు, కన్వీనర్లతో శివకుమార్ భేటి**

కొల్లిపరలోని పాలఉత్పత్తుత్తి దారుల సహకార సంఘ కల్యాణ మండపంలో ముఖ్యనాయకులు, గృహసారథులు, జేసిఎస్ కన్వీనర్లతో అన్నాబత్తుని శివకుమార్ శనివారం భేటి అయ్యారు. అనంతరం వారితో మాట్లాడారు.ఎన్నికలలో చాకచక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రతి ఓటరకు దగ్గరై అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం నియోజకవర్గ పరిశీలకులు,పార్టీ జిల్లా అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. శివకుమార్ గెలుపుకు అహర్నిశలు కృషి చేయాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆరగా చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు గొంతు ఎండుతోంది

- గోరంట్ల రిజర్వాయర్‌ను పరిశీలించిన పెమ్మసాని
- 'గుంటూరు గొంతు ఎండకుండా చూడాల్సిన బాధ్యత మాపై ఉంది.
- ఏడాదిలోపు నిధులు సేకరించి పనులు ప్రారంభిస్తాం





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక. సూర్య బ్యూరో . గుంటూరు ప్రజలకు నీళ్లు అందిస్తాం.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు నగరంలో భాగమైన గోరంట్లలో కొన్నేళ్లుగా ఆగిపోయిన రిజర్వాయర్ నిర్మాణాలను తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులైన నసీర్ అహ్మద్, పిడుగురాళ్ల మాధవి, బూర్ల రామాంజనేయులుతో కలిసి పెమ్మసాని శనివారం పరిశీలించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ: సుమారు 13 లక్షల జనాభా ఉన్న గుంటూరు నగరంలో నేటికీ నీటి ఎద్దడి సమస్య పరిష్కారం కాలేదు. నేటికీ దాదాపు 3 లక్షల మంది ప్రజలు నీళ్లు అందక ఇబ్బందులు పడుతున్నారు. టిడిపి హయాంలో రాబోయే 20-30 ఏళ్లలో పెరగబోయే జనాభాకు ఉపయోగపడేలా పలు వాటర్ పథకాలను అమలు చేసింది. అందులో భాగంగానే 40% కేంద్ర ప్రభుత్వం, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం, మరో 30 శాతం స్థానిక కార్పొరేషన్ నిధులతో మెగా ఈ ఎల్ ఎస్ ఆర్ రిజర్వాయర్ నిర్మాణానికి టిడిపి హయాంలోని గోరంట్లలో పనులు మొదలుపెట్టారు. తద్వారా గుంటూరు విలీన 10 గ్రామాలతో పాటు నగర శివారు ప్రాంతాల్లోని సుమారు 3-4 లక్షల మంది ప్రజలకు నీరు అందించాలని అప్పట్లో టిడిపి ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అందిన 40 శాతం నిధులతో పనులు ప్రారంభించగా, 2019 ఎన్నికలు రావడంతో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు ఎక్కడ పనులు అక్కడే గాలికి వదిలేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో గడిచిన 5 ఏళ్లుగా నిర్మాణాలు ఎక్కడికి అక్కడ ఆగిపోయాయి. ఇదే రిజర్వాయర్ నిర్మాణం పూర్తయి ఉంటే గ్రావిటీ ద్వారా యావత్ గుంటూరు ప్రజలకు తాగునీరు అందించగలిగే వాళ్ళం. గుంటూరు ప్రజలకు నీరు ఎందుకు అందడం లేదు అంటే అసలు కారణం ఇదే. ఇది గాక పలువురు వైసీపీ నాయకులు, అధికారులు కుమ్మక్కై అందుబాటులో ఉన్న నీళ్లను కూడా ట్యాంకర్ల ద్వారా తరలించడం వల్ల నీటి సమస్య ఏర్పడుతుంది. టిడిపి ప్రభుత్వం రాగానే ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు సమీకరించి ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. బూర్ల రామాంజనేయులు: కార్పొరేషన్‌లో గుంటూరు నగర శివారులోని 10 గ్రామాలను విలీనం చేసే ముందు మౌలిక వసతులైన తాగునీరు, డ్రైనేజీ, ఇతర అవసరాలను తీరుస్తామని పంచాయతీలలో తీర్మానాలు చేసి మరీ ఆమోదించారు. 2014 తర్వాత వచ్చిన టిడిపి ప్రభుత్వం ఆ బాధ్యతను తీసుకుంది. లోకేష్ గారు పంచాయతీరాజ్ మంత్రిగా ఉండగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సేకరించి గోరంట్ల కొండపై ప్రాజెక్టుకు అప్పట్లో శ్రీకారం చుట్టాం. రూ. 126 కోట్లతో ప్రాజెక్టును ప్రారంభించాం. 2014-19 మధ్యలో కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతో నిర్మాణాలు చేపట్టగా, 2019 తర్వాత పనులు మూలనపడ్డాయి. వైసీపీ ప్రభుత్వం నిధులు అందించకపోవడంతో కాంట్రాక్టర్లు పారిపోయారు. దీనిపై ఎప్పుడైనా మేం చర్చకు సిద్ధం. పిడుగురాళ్ల మాధవి: ప్రజలకు నీళ్లు అందించే ప్రాజెక్టును ఆపడం ప్రభుత్వాల పని కాదు. పనులు ఆపి, వెనక్కు వెళ్లిన కాంట్రాక్టర్లను సంప్రదించి ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తాం. మహమ్మద్ నశీర్ అహ్మద్: గడిచిన రెండు మూడు ఏళు ్లగా తూర్పు నియోజకవర్గంలో ఎన్నో రిజర్వాయర్లు మరమ్మతులకు గురయ్యాయి. కార్పొరేషన్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు అందించాం, అయినా చర్యలు శూన్యం. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం మానేసిన వైసీపీ ప్రభుత్వం సొంత ప్రాధాన్యతలకే విలువ ఇస్తోంది. ప్రజల వెతలు: రిజర్వాయర్ నిర్మాణాన్ని పరిశీలించి వెళుతున్న పెమ్మసానిని, ఇతర నాయకులను స్థానిక ప్రజలు కలిశారు. అక్కడి బోరు నీళ్లలో రంగు నీళు ్ళ, ఉప్పు నీళ్లు వస్తున్నాయని, నీళ్లు తాగలేక అవస్థలు పడుతున్నామని ప్రజలు ఈ సందర్భంగా పెమ్మసానికి వివరించారు. ఇదిగో నీళ్ళు ఇస్తాం, అదిగో నీళ్ళు ఇస్తామంటూ సంవత్సరాలు గడుపుతున్నారు అని వైసిపి నాయకుల పై ఫిర్యాదులు చేశారు. ప్రజల సమస్యలకు స్పందించిన పెమ్మసాని మాట్లాడుతూ రెండు నెలలు ఆగితే టిడిపి ప్రభుత్వం వస్తుందని, టిడిపి అధికారంలోకి రాగానే కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి సమస్యలు తీరుస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర వర్మ, టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, కార్పొరేటర్ నూకవరపు బాలాజీ, గోరంట్ల మాజీ సర్పంచ్ కందుల సుబ్బారావుతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలో చేరిక



దాచేపల్లి మేజర్‌న్యూస్: మండలంలోని కేసానుపల్లి గ్రామంలోని ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఐదు కుటుంబాలు వైసీపీ పాలన పట్ల విసుకు చెంది , పార్టీ సిద్ధాంతాలు నచ్చక , ఎస్సీ , ఎస్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,గురజాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో శనివారం పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వినుకొండ వజ్రం , మందా ప్రశాంత్ , వినుకొండ విజయ్ , వినుకొండ పాపారావు , వినుకొండ సురేష్ లు వైసీపీని వీడి టిడిపిలో కి చేరడం జరిగింది. పార్టీ కండువా కప్పి పార్టీ బోలోపేతానికి కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు నెల్లూరి రామకోటయ్య, చెట్టిపోగు ఏసు పాదం, వినుకొండ సుధీర్ కుమార్ , శ్రీపతి ప్రసాదు , చెట్టిపోగు దేవా తదితరులు పాల్గొన్నారు.

## మాఆస్తుల పత్రాలపై నీఫోటో ఏంది జగన్: జీవి

### బొల్లాపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి జీవీ ప్రచారం





వినుకొండ మేజర్‌న్యూస్: తాతముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులపైనా జగన్‌ఫోటోలు ఎందుకో ఇకనైనా వైకాపా ప్రభుత్వం సమాధానం చెప్పాలని వినుకొండ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు డిమాండ్ చేశారు. జగన్ తీసుకుని వస్తున్నవి భూసంస్కరణలు కాదు భూ దోపిడీ నిర్ణయాలు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారాయన. బొల్లాపల్లి మండలం చక్రాయపాలెం, హనుమాపురం మర్రిపాలెం, గార్లేదిన్నె ఇంకా కొన్ని గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి జీవీ ఆంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ జనం ఆస్తులపై జగన్‌రెడ్డి ఫొటో ఏంటని ప్రశ్నించారు. ఉంటే ప్రభుత్వ ముద్ర ఉండాలన్నారు. చివరకి పొలం గట్లపై సర్వేరాళ్లపై కూడా జగన్ ఫోటోలు వేసుకోవడం వాళ్ళ ఫోటోల పిచ్చికి, ప్రజల ఆస్తు లకు దాపురించిన ప్రమాదానికి సాక్ష్యమన్నారు. ప్రతీ పాసుపుస్తకంపై తన సొంత ఆస్తి అయినట్లు ఫొటో వేసుకున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి ఫోటోలు ఉంటే రుణాలు ఇవ్వబోమని కొన్ని బ్యాంకులు చెబుతున్నాయన్నారాయన. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. అత్యంత ప్రమాదకరమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారని, ప్రజల దగ్గర ఉన్న కాగితాలు ఇకపై ప్రభుత్వ అధికారుల వద్ద పెట్టాలని ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారని మండిపడ్డారు. ప్రజలకు ఏమో జిరాక్స్ కాపీలు ఇస్తారంట అని దుయ్యబట్టారు. చివరకు ఒరిజనల్ డాక్యుమెంట్లు జగన్‌రెడ్డి తన దగ్గర పెట్టుకుని బ్యాంకుల్లో తాకట్టు పెట్టుకుని రుణాలు తెచ్చుకున్నా అడిగే నాథుడు ఉండడని ఆందోళన వ్యక్తం చేశారు. అది పూర్తిగా అమలైతే ప్రజలంతా రోడ్డు మీద పడటమేనని హెచ్చరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేస్తారన్నారు. ఇదే సమయంలో పార్టీలకు అతీతంగా ఓట్లేసి గెలిపిస్తే వరికపూడిశెల ప్రాజెక్టుకు నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు మాట్టడుతూ ఎమ్మెల్యే వీరపనేని యలమందరావు కొంత చేశారని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా కొన్ని పనులు చేశానని, ఆంజనేయులు కొంత చేశారని ఎమ్మెల్యే బొల్లా కూడా కొంత పని చేసి ఉంటారని, పనిచేసి ఉంటే చెప్పుకోవడంలో ఎలాంటి తప్పు లేదన్నారు. ఇది మా బాధ్యతని తెలిపారు. కానీ పైసా పని కూడా చేయని ఎమ్మెల్యే బొల్లా లాంటివారు ఏ మొహం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడగడానికి ప్రజల ముందుకు వస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి కావాలన్న, పోలవరం, అమరావతి పూర్తి కావాలన్న మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో జీవీ ఆంజ నేయుల్ని, లావు శ్రీకృష్ణ దేవరాయల్ని మంచి మెజార్టీతో గెలిపించుకుంటే పల్నాడుప్రాంత సమస్యలన్నీ దాదాపు తీరినట్లే అని అంతా గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.